Published from Eluru

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:130 | మంగళవారం | మే 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.130 | Tuesday | 13 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# ఎవరీ..బద్రీ.. బద్రీనాథ్..?

## బద్రీ తో బంధుత్వమా... బేరాలున్నాయా..?

**పామర్రు టు సింగ్ నగర్ కథేమిటీ...**


**తిరువూరు టు తాడిగడప వ్యవహారమేమిటో...**

-బియ్యం మాఫీయా గాళ్లతో లింకేంటి...
-బద్రీ తో బంధుత్వమా... బేరాలున్నాయా..?
-అర్ధరాత్రి అక్కడ రచ్చ దేనికోసం...
-ఆ మాఫీయా వాళ్ళ కోసం బెదిరింపులెందుకో...
-బద్రీనాదే ఉన్నాడా...ఆ పేరును బధనాం చేస్తున్నారా...
-రాణిగారి తోట...పటమటలో మాఫీయా లీల లేల...
-మాఫీయా గుట్టు విప్పితే మనుష్యులనే లేపేస్తారా...
-రేషన్ మాఫీయా చేస్తూ సుఫారీ ల బేరాలు కూడా చేస్తారా..
-బుడమేరు వరదల్లో బ్లాక్ మెయిల్ చేసిందెవరు...
-అడిగిందే...చెప్పిందే వినాలని హుకుం జారీ చేసిందెవరు...
-మాట వినకపోతే ఏదయినా చేస్తారా...
-ఆ ఇద్దరే అప్పుడు..ఇప్పుడు శాశిస్తారా...
బాపట్లలో 40 లక్షల మాటమిటో..
-రేషన్ బియ్యం మాఫీయా ఇంతలా ఉందా...
-విజిలెన్స్ కూడా ఉకొట్టాల్సిందేనా...
-కులం కార్డు ఉంటే కోటా బియ్యం కొట్టేయ్యేచ్చా...
-ఆయన పేరుతో చేస్తున్న అరాచకాలు ఏమిటీ...
-ఆయన కే మచ్చతెచ్చిపెడు తుంటే...
-ఎవరా పెద్దాయన... ఏమిటీ పోయే కాలం...!

(రామమోహన్ రెడ్డి)

వారంతా ఒకే పాఠశాల లో చదువు కున్న విద్యార్థులే.. అయితే ఒకడు ఒకటో స్థానం ఇంకోకడు రెండో స్థానం ఇలా స్థానాలు వేరయిన అందరూ పేదవాడి బియ్యం ఎలా కొట్టేయ్యాలో అలా కొట్టేయ్యేడానికి వారికి బాగా తెలుసు.అయిన స్వార్థం,అవినీతి సొమ్ము కోసం ఆరాటం...అడ్డగోలు తనానికి నిదర్శనం... బరితెగింపు ...విచ్చలవిడి తనం...రౌడీయిజం చెలాయించాలని చూసి

మిగతా 2లో



## ఈ పాడుపనులు ఆ పెద్దాయన కు తెలుసా...?

-పేదల కోసమే ప్రాణాలు అర్పిస్తారు ఆ కుటుంబం...
-పేదల పొట్ట కొడతామంటే సహిస్తారా...
-సుఫారి గ్యాంగ్,బ్లేడ్, గాంజా బ్యాచ్ లు సమర్థిస్తారా...
-ఓకే కులం అయితే ఇలాంటి కానీ పనులు కళ్లారా చూస్తారా..
-చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వారికి కొమ్ము కాస్తారా..
-నో ఆ నేత నీతే వేరు...
-ఏమి కావాలో కోరుకో అని వైఎస్సార్ అంటే ..
-పేదలకు ఇళ్లే కావలని కొట్లాడిన కుటుంబం...
-కోటా బియ్యం కోసం కక్కుర్తి పడతార...
-పెద్దాయన... ఓ పెద్దాయన...మీ పేరు చెడగొడుతున్నారే...
-మీ పేరు చెప్పి ముష్టి పనులు చేయడానికి కూడా...
-వీరి ఆగడాలకు .మీరే కళ్లెం వేయాలి...
-వీరి సుఫారి పనులేంటో మీరే చూడాలి...

పూర్తి వివరాలు రేపటి సంచిక లో

## కాలువల తవ్వకం పనులు మే నెలాఖరుకు పూర్తి చేయాలి



-అవసరమైన చోట్ల 7రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు
-సిఈలు, ఎస్ఈలు నిరంతరం పర్యవేక్షణ చేయాలి
-అన్ని అత్యవసర పనులూ నాణ్యతతో చేయాలి
-ఇరిగేషన్ అధికారుల టెలీకాన్ఫరెన్స్ తో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

2

## ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం



-ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీ.వో నెంబర్ 3 తెచ్చాం
-న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్దరణకు చర్యలు
-సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు న్యాయం చేస్తాం
-2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 స్థానంలో గిరిజనులకు లబ్దిచేసే నిర్ణయాలపై అధ్యయనం
-గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి



## ఆలకించారు.. ఆపన్నహస్తం అందించారు..

- దివ్యాంగునికి గంటలోనే ట్రై సైకిల్ పంపిణీ
- ఆనందబాష్పాలతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:
దివ్యాంగుని వద్దకే వెళ్ళి సమస్యను ఆలకించి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గంటలోపే అమలుచేసి దివ్యాంగుని కోరికను నేరవేర్చి మానవత్వాన్ని చాటుకున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో అనుకోని సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ఉండాలి అనే అంశంపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ముగించుకుని తిరువూరు పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చూపులు తనవైపు దీనంగా చూస్తున్న



దివ్యాంగునిపై పడ్డాయి.. ఆయనకు రెండు కాళ్లు పనిచేసే స్థితిలో లేవు. కలెక్టర్ వద్దకు నేరుగా వచ్చి సమస్యనూ చెప్పుకోలేని దీనస్థితి. దీంతో కలెక్టరే స్వయంగా దివ్యాంగుడు కూర్చున్న చోటికి వెళ్లారు. మోకాళ్ళపై కూర్చున్నారు. ఆశగా చూస్తున్న దివ్యాంగుడిని చిరునవ్వుతో పలకరించి, ఎక్కడి నుంచి వచ్చారు... ఏమిటి పరిస్థితి..

మిగతా 2లో

# ప్రతి ఏడాది నర్సులకు అవార్డులందిస్తాం

-ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం
-చిత్తశుద్ధి, అంకితభావం, కరుణ, సేవ ల కలయికే నర్సింగ్ వృత్తి
-ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి
-వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:
చిత్తశుద్ధి, కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మల పల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్ మరియు మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య



అతిధిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వృత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షిం చేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణా లను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవ లం దించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వృత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సుల సేవలు అని తర సాధ్యమైనవని, నర్సులు సంపదను సృష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగడటమేనన్నారు. సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటే ఫిర్యాదులు వస్తాయన్నారు. ప్రజలకు పటిష్టమైన వైద్యం అందించాల్సిన బాధ్యత మంత్రిగా నాపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉందన్నారు. అందుకోసమే బడ్జెట్ లో వైద్య రంగానికి రూ. 20 వేల కోట్లు కేటాయించారన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దృక్పథంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాసలో స్కూటీ దొంగతనం

ప్రజాభూమి పలాస:


పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పాత జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఆవరణలో నిలిపిన స్కూటీని ఓ దుండగుడు దొంగలించుకుపోయాడు ఆదివారం అర్ధరాత్రి తరువాత ఈ దొంగతనం జరిగింది ఆ దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి బాధిత మహిళ సోమవారం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# సంపాదకీయం

## పాక్ లో అసంతృప్తి పీక్ లో..!

మొన్నటి దాడులు పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలపైనే జరిగాయో..పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని తీవ్రవాద ప్రాంతాలపైనే జరిగాయో..పాకిస్తాన్ ప్రభుత్వం చెబుతున్నట్టు ఆ దేశంలోని నివాస ప్రాంతాలపై(?)జరిగాయో..ఒకటి మాత్రం పక్కా..ఇకపై పాకిస్తాన్ ప్రజలనుప్రతి ఉదయం బాంబుల మోతలే నిద్రలేపనున్నాయి.ఇప్పటికే ఆ దేశ ప్రజలకు, పాలకులకు నిద్రలేని రాత్రులు మొదలయ్యాయి. ఏ సమయంలో తమ ఇళ్లపైబాంబుల వర్షం కురిసి తమ ప్రాణాలు నిశీధిలో..కుటుంబం అంతా ఒక్క చోటే పడుకున్నా గాని ఒకరికి తెలియకుండా ఒకరు చనిపోతామనే ఆందోళనతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.ఆ భయం మొన్న మంగళవారంతో పరాకాష్టకు చేరుకుంది.తమకు ప్రత్యక్షంగా..పరోక్షంగా ప్రమేయం ఉన్నా లేకున్నా..దశాబ్దాల తరబడి తమ పాలకులు అనుసరిస్తున్న భారత వ్యతిరేక వైఖరి ఈరోజున..ఇలా తమ పాలిట సింహస్వప్నంగా పరిణమించిందని పాకిస్తాన్ ప్రజలు గ్రహించడానికి ఎంతో



సమయం పట్టలేదు. పెహల్గాన్ ఉగ్రదాడి తర్వాత భారత్ ప్రతీకార చర్యకు దిగుతుందని..ఫలితం తీవ్రంగాఉండబోతోందని పాకిస్తాన్లో ప్రతి పౌరునికి తెలుసు.అంతే కాదు..తమ ప్రభుత్వం ఎంతగా బీరాలు పలికినా తమ దేశ సైనిక బలం భారతదేశ సైనిక సంపద ముందు ఎందుకూ కొరగాదని కూడా పాకిస్తాన్ ప్రజలకు బాగా ఎరుక..!పౌరుల మనస్తత్వం ఇలా ఉండగా ఇవేవీ పట్టని పాకిస్తాన్ పాలకులు ప్రపంచదేశాల మాటలను




కూడా పెడచెవిన పెట్టి కాశ్మీర్ విషయంలో..ఆ అంశమే ప్రధానంగా ఇండియాతో చెలిమి విషయంలో అనవసర ప్రతిష్ఠలకు..అత్యాశకు పోయిమొదటి నుంచి కొరివితో తల గోక్కుంటూనే వస్తున్నారు.ఇది తలకి మించిన భారమని ఆ దేశ పెద్దలకు తెలియక కాదు.అత్యంత శక్తిమంతమైన భారతదేశానికి ఎదురెళ్లి ఇప్పటికే ఎన్నో చావు దెబ్బలను చవిచూసిన అనుభవం పాకిస్తాన్ కు ఉంది.

అయినా బుద్ధి మారని దాయాది ఇండియాని ఎదుర్కోడానికి అందుబాటులో ఉన్న..లేని ఎన్నో మార్గాలను ఎన్నుకుంది.వాటిలో ప్రధానమైనది భారత దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం.ప్రపంచంలోని ఉగ్రవాదసంస్థలు ఎన్నిటినో ఎంచి..ఏరి తమ




దేశంలో ఆశ్రయం ఇవ్వటమే గాక శిక్షణా శిబిరాలను కూడా నిర్వహించిఅవకాశం దొరికినప్పుడల్లాభారత్ పై దాడులకు ఉసిగొల్పడాన్ని పాకిస్తాన్ ఒకపనిగా పెట్టుకుంది.నిజానికి ఈ విషయంలో పాకిస్తాన్ పాలకులు తమ దేశ పౌరులకు తీరని అన్యాయం చేస్తూ వస్తున్నారు.ప్రజలపై..వారి అవసరాలపై..సౌకర్యాలపై ఖర్చు చేయాల్సిన సొమ్మునుఉగ్రవాదులపై.. వారిని మేపడంపై ఖర్చు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఫలితంగా పాకిస్తాన్లో తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులు తలెత్తి ప్రజల్లో కనీవినీ ఎరుగని అసంతృప్తి నెలకొంది.ప్రజల్లో ప్రభుత్వం పట్ల భయంకరమైనఅసంతృప్తి ఏర్పడి ఉంది.సామాన్య పౌరులు తిండి కోసం అల్లాడుతున్న పరిస్థితుల్లో పాకిస్తాన్ ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టిఉగ్రవాదులకు ఖరీదైన



మాంసాహారం పెడుతూ ఉండడం గమనించదగ్గ విషయం.ఇప్పుడు తాజా పరిణామాల్లో కూడా పాకిస్తాన్ ప్రజల్లో కొంత మేర అభిప్రాయ బేధాలున్నట్టుగా తెలుస్తోంది.యుద్ధం పట్ల ఆ దేశ ప్రజల్లోకొందరు సుముఖంగా లేరు.దీనికి కారణం భారతదేశంపైప్రేమ కాదు..తమ బ్రతుకులుఏమవుతాయోనన్న ఆందోళన.

ఇండియాతో తలపడే శక్తి పాకిస్తాన్ కు లేదు.పాక్ దుర్బుద్ధి కారణంగా ప్రపంచ దేశాల మద్దతు కూడా ప్రధానంగా ఇండియాకే లభించే అవకాశాలు జాస్తి.ఫలితంగా పాకిస్తాన్ ఓటమి పాలైతేతమ భవిష్యత్తు ఏమిటన్నది పాకిస్తాన్ ప్రజల ప్రధాన ఆందోళన.ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ పై యుద్ధంలో గెలుపొందడం మాట అటుంచితే పాక్ ప్రజల్లోని ఈ అభిప్రాయబేధాలు ఆ దేశ విభజనకు దారి తీసినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు.




-ఎలిశెట్టి సురేష్ కుమార్
(జర్నలిస్ట్..9948546286)

## కాలువల తవ్వకం పనులు మే నెలాఖరుకు పూర్తి చేయాలి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

రాష్ట్ర వ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క,తూటకాడ తొలగింపు,షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు, గ్రీజు పెట్టడం వంటి నిర్వహణ పనుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 344 కోట్ల రూపాయలు విడుదల చేశారని,ఈ పనులను స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సోమవారం విజయవాడలో జలవనరుల క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలు, ఎస్ఈలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారాయన.ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గుర్రపుడెక్క, తూటికాడ వంటి వాటి తొలగింపుకోసం,మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించుకోవాలని సూచించారాయన. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చిందని, నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం, 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావడం అని ఆయన అధికారులకు సూచించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి.ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి నిమ్మల రామానాయుడు, గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యత తో పూర్తి చేయాలన్నారు

## ప్రతి ఏడాది నర్సులకు అవార్డులందిస్తాం

మొదటిపేజీ తరువాయి

మా స్థాయిలో మేము సమస్యలు పట్ల సానుకూలంగా ఉంటూ, క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నా, క్షేత్ర స్థాయికి వెళ్లటంలేదనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఇవన్నీ వాస్తవాలు కాదని వారికి కూడా తెలుసునన్నారు. ఇటీవల ఒక ఉద్యోగి నన్ను బెదిరిస్తూ నాకు కామెంట్ పెట్టారని, అదే గత ప్రభుత్వం అయితే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించేదన్నారు. నేను అలా చేయలేదని, కాని మేము అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఇటీవల అనంతపురంలో బేబీ మిస్సింగ్ లో మీడియా లో వచ్చిన వార్తలు వల్ల నర్సు మీద చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, నిజం తెలుసుకుని తర్వాత సరిచేసామన్నారు. ఏపీ లో నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్సరం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కొరకు రిజిష్టర్ చేసుకుంటున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఎంవోయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పిస్తామన్నారు. దీనివల్ల మన వాళ్లు విదేశాల్లో కూడా నర్సుల ఉద్యోగాల ద్వారా సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. సరైన అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూడదని ఈ విధంగా వృత్తి నైపుణ్యం లో కూడా శిక్షణను అందిస్తామన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సింగ్ రిజిస్ట్రేషన్ ను ఆన్ లైన్ లో ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో పని చేసే వారికి కూడా సమస్యలు ఉంటాయని, వారికి కూడా కుటుంబాలు ఉంటాయని గుర్తించాలన్నారు. 11 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై సంతృప్తి సూచీ 40 శాతం నుంచి 75 శాతానికి చేరిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుప త్రుల్లో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయన్నారు. న్యూరాలజీ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయ న్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంకా కాలేజీల్లో సీట్లు పెరుగుతాయన్నారు. విద్యార్థుల రిక్వైర్మెంట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నర్సింగ్ రంగంలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఐదుగురు నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ఇచ్చామన్నారు. నర్సింగ్ రంగంలో సేవల్ని ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ ఈ అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. ప్రతి ఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారన్నారు. ముందుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, అధికారులు పూలమాలలు అర్పిం చారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీ.ఎస్.వీ.ఎల్. నర్సింహమ్ మాట్లాడుతూ నర్సుల ఉద్యోగ అవకాశాల్లో మెరుగుదల కోసం విదేశీ భాషల్లో శిక్షణను అందించనున్నామన్నారు.

దీనివల్ల గ్లోబల్ గా మన వాళ్లు నర్సుల పోస్టులను అందుకోగలరన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ. వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్. జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవార్డుల్ని అందుకున్నవారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్ఆర్ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్సి ఎంపిహెచ్డబ్ల్యు పి. రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. గంగాభవాను లు ఉన్నారు

## ఆలకించారు.. ఆపన్నహస్తం అందించారు..

మొదటిపేజీ తరువాయి

ఎందుకోసం వచ్చారు అని అడిగారు. కలెక్టర్ ప్రశ్నలు విన్న దివ్యాంగుడు కన్నీటి పర్యంతమయ్యాడు. విజయవాడ పటమట 10వ డివిజన్కు చెందిన గద్దె తంబి తన చేతిలో ఉన్న ఆధార్ కార్డు, తన వికలాంగత్వాన్ని నిర్ధారణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఇచ్చిన ధ్రువీకరణ పత్రం కలెక్టర్కు చూపిస్తూ తనకు ఉపాధి ఏమీ లేదని, నడవలేని స్థితిలో ఉన్నానని తనకు ట్రై సైకిల్ సమకూరిస్తే దాంతో జీవిస్తానని కలెక్టర్ డా. జి.లక్ష్మీశను అభ్యర్థించారు. కలెక్టర్ ఆ వికలాంగుడు ఇచ్చిన పత్రాలను పరిశీలించి, తప్పకుండా సమస్యను ఈరోజే పరిష్కరిస్తానని అధైర్య పడవద్దని ధైర్యంతో బ్రతుకు బాటలో ముందుకు వెళ్ళాలని భుజంతట్టి తిరువూరు పర్యటనకు బయలుదేరారు. వెంటనే దివ్యాంగుడు కోరిన విధంగా మూడు చక్రాల వాహనాన్ని తక్షణం సమకూర్చాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దివ్యాంగుని విజ్ఞప్తిపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన జిల్లా కలెక్టర్.. మార్గమధ్యంలో దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆరా తీయడంతో సరిగ్గా గంటలోనే దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాల కులు కామరాజు మూడు చక్రాల వాహనాన్ని సమకూర్చగా.. జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం గద్దె తంబికి అందజేశారు. ఒక దివ్యాంగుడు తనకు దారి చూపాలని దీనంగా అడిగిన అభ్యర్థన కలెక్టర్ గుండెల్ని పిండేసింది. ఇటువంటి వారికి చేసే సేవ విధి నిర్వహణలో భాగమే అయినా.. మానవత్వంతో స్పందించే గుండె కూడా ఉండాలి కదా. సరిగ్గా అటువంటి హృదయం కలిగిన కలెక్టర్కు మూడు చక్రాల వాహనం పొందిన వికలాంగుడు గద్దె తంబి ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ సమయంలో తనకు ఉచితంగా వాహనం అందజేయడం నిజంగా నమ్మలేకపోతున్నానని, మానవత్వం ఉన్న అధికారులు ఉన్నారంటే నమ్మేవాడిని కాదని.. కానీ జిల్లా కలెక్టర్ స్పందించిన తీరు చూసి మానవత్వం కలిగిన అధికారులు ఉన్నారని నమ్ముతు న్నానని తంబి అన్నారు.

## గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య సంక్లిష్టం :ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ''1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు'' అని సిఎం అన్నారు. చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం :జీవో నెంబర్ 3 పునరుద్ధణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్దరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్దరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

## ఎవరీ...బద్రీ... బద్రీనాథ్...?

మొదటిపేజీ తరువాయి

చివరికి కుల అహంకారముతో విర్రవీగడం పరిపాటిగా మారింది.ఇదెక్కడో కాదు బెజవాడ కేంద్రం గా జరుగుతున్న రేషన్ మాఫీయా చివరికి బెదిరింపు, భయభ్రాంతులకు ఒకరి నౌకరు చేసుకునే స్థాయికి మాఫీయా విస్తరించి పోయింది. ఒకరు పేరుకే శ్రీరామచంద్రుడు కానీ పేదల పొట్టకొట్టి ప్రభుత్వం అందించే కోటా బియ్యం కొట్టేస్తూ తన మాఫీయా సామ్రాజ్యాన్ని నలువైపులా విస్తరించి అతి పెద్ద డాన్ గా అవతరించి శాసించాలని ఆరాటం. ఈ ఆరాటం లో ఎన్నో అరాచకాలు చేయడం పరిపాటిగా మారింది. తన అసకి హద్దు లేక ఆఖరికి కులం కార్డు తో కూటమి ప్రభుత్వం లో కోటా బియ్యం మొత్తాన్ని కొట్టేయ్యాలని ఒక కోటరిని ఏర్పాటు చేసుకున్నాడు.ఆ కోటరీ గురించి ఎవరైన మాట్లాడిన వివరాలు వెల్లడి చేసిన వారిపై అనుచితంగా ప్రవర్తించే స్థాయికి దిగజారి పోయిన పరిస్థితి ఏర్పడింది. తిరువూరు కేంద్రం గా నడుస్తున్న రేషన్ దందా అటు చింతలపూడి వరకు చేరి అక్కడి స్థానిక పోలీసులను తన నోట్ల కట్టలతో కొనేసినట్లు కూడా ప్రచారం చేసుకుంటూ చాట్రాయి, ధర్మజిగూడెం ,ఏలూరు, తిరువూరు, నందిగామ, భవానిపురం ,ఇబ్రహీంపట్నం ,పటమట,కృష్ణలంక ,సింగ్ నగర్,నున్నా ఇలా అనేక ప్రాంతాల్లో కోటా బియ్యాన్ని కొట్టేస్తున్న సంబందిత అధికారులు చూస్తూ ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇక ఈ డాన్ కు కొత్తగా తన సామాజిక వర్గానికి చెందిన ఒక బుల్లి డాన్ కొత్తగా తెరమీదికి వచ్చినట్లు కూడా పుకార్లు వినిపిస్తున్నాయి.

పామర్రు లో టు సింగ్ నగర్ కు చేరి బుడమేరు వరదల్లో బురదలో ఉన్న పేదవాడిని కూడా వదలకుండా రేషన్ బియ్యాన్ని దోచుకుని తనకు అడ్డుగా ఉన్న వారి మీద కొన్ని అసత్య కథనాలను ప్రజాభుమి పేపర్ ను మార్ఫింగ్ చేసి దొంగ పనులకు దిగడంతో పాటు ఓ ఆటో డ్రైవర్ కు దాదాపు 2.5 లక్షల సుఫారీ కూడా ఇచ్చి ప్రాణాలు కూడా తీయమని ప్లాన్ వేసినట్లు కూడా వదంతులు కూడా అప్పట్లో వచ్చాయి. ఇలా నేడు డాన్ నరేంద్రగా ఎదిగి ఏవరినైన ఎదురించి మాఫీయా డాన్ గా బెజవాడలో ఎలుబడి సాగించాలని ఏలూరు లో ఉంటూ మాఫీయా ముష్టి కోసం బ్రతికే ఒక జర్నలిస్టు ముసుగులో ఉన్న యుర్నలిస్ట్ బ్రోకర్ గాడిని, రాజమండ్రి లో ఉంటూ ఒక ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్ గా చలామణి అవుతూ ఇప్పటికే అనేక మార్లు తన్నులు తిన్నా తిక్క కుదరని తిక్క నాయళ్లతో పేపర్ మర్ఫింగ్ లు, ఫేస్బుక్,వాట్సఫ్ లలో వీరి ఆగడాల గురించి వాస్తవాలు రాసే వారిపై నీచమైన పోస్టులు పెట్టిస్తూ దందా నడుపుతూ ఇటీవల కాలంలో కొత్త రకం దందాకు తెరలేపి నట్లు సమాచారం అందుతోంది.

బెజవాడ నిగర్వి, ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుని ప్రజా జీవితంలో ఎంతో ఉన్నతంగా ఉంటూ కేవలం నిస్వార్థ సేవతో రాజకీయా ల్లో ఉన్న ఒక మహోన్నత వ్యక్తి పేరు చెప్పి ఆయన కార్యాలయంలో బద్రీ బద్రీనాథ్ అనే పేరు తో ఈ మాఫీయా గాళ్ళు కొంతమంది చిన్నా చితక వారిపై జులుం ప్రదర్శిస్తూ పుష్ప సినిమా లాగా సిండికేట్ కావాలని బెదిరింపులు కూడ దిగుతున్నట్లు తెలియవచ్చింది. ఇదంతా కేవలము విజిలెన్స్ అధికారులు, పోలీస్, సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యం వల్ల నా,లేక వారు కూడా ఈ డాన్ లు చంపేస్తారని భయపడుతూ ఉన్నారా లేక నోట్ల కట్టల కోసం కోటా బియ్యం కొట్టేస్తున్నా చూస్తూ ఉన్నారా అన్నది అర్థం కాని ప్రశ్నగా మిగిలి పోతుంది.

ఇలా బెదిరించి బాపట్లలో కోటా బియ్యం కొట్టేసి దాదాపు 40 లక్షల రూపాయలు ఎగనామం పెట్టి నట్లు, నందిగామ లో కూడా ఇలా చేయబోతే అక్కడి కి రాకుండా చేసినట్లు తెలియవస్తోంది

## చంద్రగిరి మండలంలోటిడిపి గ్రామ కమిటీఎన్నికలు..

ప్రజా భూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం గంగుడుపల్లి పంచాయతీ, డోర్న కంబాల వంచాయుతీ, తొండవాడ పంచాయతీలోఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆయా పంచాయతీలలో గ్రామ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందులో భాగంగా గంగుడుపల్లిపంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వాసుదేవరెడ్డి,ఉపాధ్యక్షులుగా రాజశేఖర్,ప్రధాన కార్యదర్శిగా గుణ శేఖర్ ను ఏకగ్రీవ ఎన్నుకున్నారు.అదేవిధంగా డోర్న కంబాలపంచాయతీ టిడిపిగ్రామ కమిటీఅధ్యక్షులుగా లోకేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బీగాల మహేష్,ప్రధాన కార్యదర్శిగా శ్రీపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తొండవాడ పంచాయతీ నందు టిడిపిగ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఉమాపతి రెడ్డి,ఉపాధ్యక్షులుగా సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు గౌస్ బాషా,తులసి రెడ్డి,గిరిధర్ రెడ్డి,కుమార్ రాజా రెడ్డి,మోహన్ రెడ్డి,రఘు యాదవ్,జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య భక్తుడే కాదు, సంఘ సంస్కర్త

### - ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



అన్నమయ్య కేవలం శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడే కాకుండా గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి కొనియాడారు. అన్నమాచార్య 617వ జయంతిని సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు.శకం 1408 లో వైశాఖ పౌర్ణమి నాడు అన్నమయ్య అవతరించారన్నారు. అన్నమయ్య జీవితం, ఆయన సంకీర్తనలు సమాజానికి ఆదర్శం, అనుసరణీయం మార్గదర్శకం స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు.

**బుద్ధ జయంతి**: 2588 వ బుద్ధ జయంతిని సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు దశావతారాలలో 9వ అవతారంగా బుద్ధుని పరిగణిస్తారన్నారు. కొరికలే దుఃఖానికి కారణం, ఆ కోరికలు త్యజిస్తే దుఃఖం వుండదు అని ఆయన చేసిన బోధనలు సార్వజనీనం, సార్వ కాలీనం, సార్వ ప్రాంతీయం అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న నాగరాజు, బద్రీ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల,చెరుకుముడి వారి వివాహ వేడుకల్లో , ఎంపీపీ చల్లా గంగాదేవి దంపతులు

ప్రజాభూమి, వేముల



మండలం లోని స్థానిక బచయ్యగారిపల్లి కి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు,వార్డ్ మెంబర్ ఆకుల రాజశేఖర్,పుష్పలత దంపతుల కుమార్తె అపూర్వ,అదే గ్రామానికి చెందిన చెరుకుముడి లక్ష్మినారాయణ,రమాదేవి దంపతులు చిన్న కుమారుడు రాంబాబు తో ఆదివారం ఉదయం పులివెందుల రింగ్ రోడ్డు లోని బసిరెడ్డిపల్లి తోట లో ఉన్నటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నందు పెద్దలు పురోహితుల కిరణ్ కుమార్ శర్మ సమక్షం లో వివాహం ఘనంగా జరిగింది.ఈ వివాహానికి ,ఎంపీపీ చల్లా గంగా దేవి,వెంకట నారాయణ దంపతులు ఆదివారం ఉదయం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నిండు నూరేళ్ళు పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆశీర్వదించారు.వీరితో పాటు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ పత్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్ద పోతుల హనుమంతు రాయుడు,గౌరవ అధ్యక్షులు పెద్ద పోతుల ఆంజనేయులు,కడప జిల్లా అధ్యక్షులు గంగినాయుడు,గాండ్లపెంట మాజీ ఎంపీపీ తాతం జగన్ మోహన్, సారే సుబ్రమణ్యం,చల్లా శ్రీనివాసులు,ఆకుల రామాంజనేయులు,రమేష్,వెంకటస్వామి,చల్లా సుదర్శన్ బాబు,శివ రామ కృష్ణయ్య,జరుగు వెంకట రమణ,రాజు,ప్రసాద్,జనార్ధన్,ఆంధ్ర ప్రదేశ్ పత్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,ఓబులేష్,ఆకుల రాఘవ,రాకేష్,మణికంఠ,బాబు,నడిపెన్న,శివ శంకర్,కొడాలి నాని,పోరెడ్డి సుబ్బారెడ్డి,రాజా,నాగేష్,రవి నాయకులు పలువురు పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సవరప్పాలెం లో అత్యంత వైభవంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమలు

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సవరప్పాలెం గ్రామంలో శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆదిత్య అంబికా సమేత విశ్వేశ్వర గణపతి విష్ణు పంచాయతన తో కొలువైన దేవాలయంలో ఈ నెల 8వ తేదీన వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం సాయంత్రం శ్రీ శ్రీ రమా సత్యనారాయణ స్వామి మరియు అంబికా విశ్వేశ్వర స్వామి వారి వార్ల కళ్యాణం మహోత్సవం ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. వైశాఖ పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ స్వామి వార్లకు, అమ్మవార్లకు చక్ర స్నానం, త్రిశూల స్నానం కార్యక్రమం భక్తుల సమక్షంలో ఆలయ అర్చకులు దొంతుకుర్తి శ్రీనివాస శాస్త్రి వేదమంత్ర పారాయణములతో నిర్వహించారు. అనంతరం సత్తి చిన్న తమ్మన్న కుటుంబీకులు సామూహికంగా 800 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నవరంలో నివాసం ఉంటున్న సత్తి బాల కృష్ణ భక్తులకు అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు అందజేసారు. గ్రామంలోని సత్తి కుటుంబీకుల ఇలవేల్పు, ఆరాధ్య దైవం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతం నుండి సత్తి కుటుంబీకులు, వారి ఆడపడుచులు , గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ ఆరాధ్య దైవం నకు భక్తితో పూజలు జరిపించారు.

గర్భాలయంలో సూర్యనారాయణ స్వామి, శివుడు, లక్ష్మీదేవి, గణపతి,సత్యనారాయణ స్వామి అందరూ ఒకే గర్భాలయంలో కొలువై ఉండడం ఈ ఆలయ ప్రాముఖ్యత. విష్ణాలయం అయినప్పటికీ ఈ ఆలయంలో నందీశ్వరుడు ఉండడం మరియొక ప్రాముఖ్యత రాష్ట్రంలో ఇటువంటి ఆలయాలు మూడు మాత్రమే ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి తూర్పు గోదవరి జిల్లా నీటి సంఘం ఉపాధ్యక్షులు సత్తి వెంకటరత్నం , సత్తి బాలకృష్ణ ,సత్తి వెంకటేశ్వరావు, జనసేన కౌన్సిలర్ పడాల శ్రీదేవి నానాజీ దంపతులు, చిందడగరువు ఎంపిటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు,

సత్తి మురళీ ప్రసాద్, సత్తి రామచంద్రమూర్తి,సత్తి వెంకట శ్రీ రామ కృష్ణ రావు, అదత్రావు. గురునాథ్, సత్తి నానాలు,సత్తి నాగబాబు,సత్తి ఫణి కిషోర్ ,సత్తి శ్రీ రామ వర ప్రసాద్, సత్తి నాగు ,కోటిపల్లి పెద్ద బాబులు, కోటిపల్లి చినబాబులు,పెద్దిరెడ్డి దొరబాబు, గ్రామ సచివాలయం సిబ్బంది. యువత. మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.


## అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**- సమస్యను పరిష్కరించాలనే నిబద్ధత అధికారుల్లో ఉండాలి**
**- అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే చర్యలు తప్పవు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అర్జీని గడువులోపు పరిష్కరించడం ఎంత ముఖ్యమో.. అర్జీదారుడు పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం చేసేలా సమస్యకు పరిష్కారం చూపడం అంతకంటే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాస రావులతో కలసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. తిరువూరు ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజలు అర్జీ ద్వారా విన్నవించుకున్న సమస్యకు అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. అప్పుడే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం అసలు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అధికారులు అర్జీదారులను వారి కుటుంబ సభ్యులుగా, వారి సమస్యగానే భావించి ప్రతి అర్జీకి సరైన పరిష్కారం



చూపాలని అన్నారు. అర్జీని స్వీకరించిన నాటి నుండి నిర్దేశ గడువులోగా దరఖాస్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించే వరకు వివిధ దశల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని సానుభూతితో, నిజాయితీగా పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్య పరిష్కార కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ప్రతి శాఖకు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, అర్జీని కిందిస్థాయి అధికారికి అప్పగించకుండా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారే అర్జీదారునితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి, సమస్యను సావధానంగా వినాలన్నారు. అర్జీ వివరాలను పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా వారిలో సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకం కలుగుతుందన్నారు. సున్నిత అంశాల్లో అయితే నేరుగా కలిసి మాట్లాడటం మంచిదని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్‌హెచ్‌వో తదితర అధికారులు అర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అప్పుడే అర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందని వివరించారు. కిందిస్థాయిలో పరిష్కారానికి వీల్లేని వాటిని సరైనవిధంగా పైస్థాయికి పంపాల్సి ఉంటుందని అన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని, ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.

**మొత్తం 283 అర్జీలు:**

మొత్తం 283 అర్జీలు స్వీకరించగా.. వీటిలో తిరువూరు మండలానికి చెందినవి 146, రెడ్డిగూడెం మండలం నుంచి 7, ఎ.కొండూరు మండలం నుంచి 38, విస్సన్నపేట మండలం నుంచి 47, గంపలగూడెం మండలం నుంచి 45 అర్జీలు ఉన్నాయని వివరించారు.

కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ ఎస్.దేవదత్తు, ఏసీపీ ఎ.వెంకటేశ్వరరావు, తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండల తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్ఫూర్తిని రగిలించే ఇగ్నైట్- ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమం

**- ప్రజల వినూత్న ఆలోచనల డాక్యుమెంటేషన్ సెంటర్‌గా కూడా ఇగ్నైట్ సేవలు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లాస్థాయిలో ఇగ్నైట్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ ప్రాంగణంలో ఇగ్నైట్ సెల్‌ను ప్రారంభించారు. ఈ ప్రత్యేక సెల్ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దార్శనిక ప్రణాళికపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ శాఖల మధ్య సమన్వయ సాధనకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు. ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త



సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటికోసం దరఖాస్తు చేసుకోవడంలోనూ తోడ్పడుతుందన్నారు. ఇందుకోసం ప్రత్యేక కౌన్సెలింగ్ సిబ్బంది ఉంటారన్నారు. సమాచారాన్ని అందించే కరపత్రాలతో పాటు వివిధ దరఖాస్తులు కూడా ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. రోజుకో డిపార్టుమెంట్ ఇగ్నైట్ స్టాల్‌ను ఏర్పాటుచేస్తుందని, ఆ శాఖ కార్యకలాపాలతో పాటు ఆ శాఖ పరిధిలోని పథకాలు, కార్యక్రమాలపైనా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఆర్థికంగా, సాంకేతికంగా, మార్కెటింగ్ పరంగా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చే కొత్త ఆలోచనలను సరైన విధంగా నమోదుచేసే డాక్యుమెంటేషన్ సెంటర్‌గా కూడా వ్యవహరిస్తుందని.. ఈ ఆలోచనలపై శాఖల సమీక్షా సమావేశాల్లో చర్చించి, నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. తొలిరోజు వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ స్టాళ్లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడుదల రజిని పై పోలీసుల దౌర్జన్యం సరికాదు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

మాజీ మంత్రి విడదల రజినిపై పోలీసుల దౌర్జన్యంచంద్రబాబు కక్షసాధింపు చర్యలు వెర్రితలలు వేస్తున్నాయి. దేశంలో యుద్ధవాతావరణం నెలకొని ఉంటే చంద్రబాబు మాత్రం రాష్ట్రంలో అరాచకాలు చేస్తున్నాడు. ఓవైపు దేశంలోని ప్రజలంతా ఉగ్రవాదులను మట్టుబెట్టాలన్న సంకల్పంతో రక్షణ బలగాలకు సంఘీభావం తెలిపితే, ఈరాష్ట్రంలో చంద్రబాబు, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలను ఏరకంగా కట్టడి చేయాలి, ఎలా కక్షలు తీర్చుకోవాలని అన్నదానిపై దృష్టిపెట్టాడు. అందుకే అంటున్నాం.. దేశమంతా యుద్ధంలో, చంద్రబాబు రాజకీయ కక్షల్లో అని చంద్రబాబునాయుడు లాంటి రాజకీయనాయకుడ్ని ఎక్కడా చూసి ఉండం. లేని లిక్కర్ స్కాంను సృష్టించి, అబద్ధాలను ఆరోపణలుగా మార్చి దానిచుట్టూ కక్ష తీర్చుకునే క్రమంలో ఓవైపు జగన్గారి చుట్టూ ఉన్న వ్యక్తులను టార్గెట్ చేయడమే కాకుండా, మరోవైపు వైయస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్షలు తీర్చుకునే కార్యక్రమాన్ని చంద్రబాబు చేస్తున్నాడు. చంద్రబాబు మొత్తం, తన బలాన్ని, తన బలగాన్ని దుర్మార్గాలకే వాడుకున్నార. తీవ్రంగా అధికార దుర్వినియోగం చేశారు. చట్టాన్ని, న్యాయ ప్రక్రియను, కోర్టులను అపహాస్యం చేశారు.

మాజీమంత్రి విడదల రజని పట్ల నిన్న చిలకలూరిపేట సీఐ వ్యవహరించిన తీరును రాష్ట్రం, దేశం మొత్తం చూసింది. పల్నాడు జిల్లా నాందెడ్ల మండలం మాను కొండ వారి పాలెం ఓ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి విడదల రజిని పై పోలీసులు దౌర్జన్యంకు పాల్పడ్డారు. వైయస్ఆర్సీపీకి చెందిన శ్రీకాంత్ ను అరెస్ట్ చేయడానికి పోలీసులు ప్రయత్నించారు దీనిపై పోలీసులను ప్రశ్నించిన విడదల రజిని పై సీఐ సుబ్బారాయుడు దౌర్జన్యంగా వ్యవ హరించారు. ఏ కేసులో శ్రీకాంతు అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలని విడదల రజిని పోలీసులను నిలదీశారు. దీనికి సమాధానం చెప్పకుండానే విడదల రజిని కారు లో ఉన్న శ్రీకాంత్ని తీసుకు వెళ్ళటానికి విడదల రజినిని నెట్టివేసి, శ్రీకాంతు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మహిళా మంత్రి అని



కూడా చూడకుండా పోలీసులు ప్రదర్శించిన వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసులు తీరు అత్యంత అభ్యంతరకరం. రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసులు అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. పలు సందర్భాల్లో ఇది రుజువైంది కూడా. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలను అడ్డుకునే పని మానేసి, అధికార పార్టీకి కొమ్ముకాసే పనిలో కొందరు పోలీసు అధికారులున్నారు. మా పార్టీ నాయకురాలు విడదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుని వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. పీఏను అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అరెస్టుకి గల కారణాలను అడగడం కూడా నేరమా? పోలీసులను ప్రశ్నిస్తే మహిళ అని కూడా చూడకుండా దాడి చేస్తారా? చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే రౌడీల్లా వ్యవహరించడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయిలోలి దిగజారిపోయాయనే దానికి ఈ ఘటనే ఉదాహరణ. సీఐ సుబ్బారాయుడుని వైయస్సార్సీపీ నాయకుల మీద ఈ విధంగా కక్షసాధింపులకు పాల్పడేందుకే టీడీపీ ఎమ్మెల్యే నియమించుకున్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పట్ల చిలుకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు సభ్యతా, సంస్కారాలను మరిచిపోయి కీచకుడిలా వ్యవహరించారు. శ్రీకాంత్మీద ఉదయం 11 గంటలకు ఫిర్యాదు వస్తే వెంటనే అంటే గంటన్నర వ్యవధిలోనే పోలీసులు మాజీ మంత్రి కాన్వాయన్ను అనుసరించారు. కారణం అడిగినందుకు ఆమెపై దౌర్జన్యంచేశారు కనీసం ఈ ఫిర్యాదుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కూడా నిన్న రాత్రి 7 గంటలకు నమోదుచేశారు. అంటే ఫిర్యాదు ఏంటో? దాని వివరాలేంటో? ఆ ఆరోపణలకు కనీసం ప్రాథమిక వివరాలు ఉన్నాయా? లేవా? చట్ట ప్రక్రియలో ఆరోపణలు నిలబడతాయా? లేవా? అన్న కనీసం ఇంగితాన్ని పోలీసులు ఉపయోగించడంలేదు. పైన టీడీపీ పెద్దలు చెప్పడం, వెంటనే అరెస్టులకు దిగి నానా బీభత్సం సృష్టించడం చేస్తున్నారు.

ప్రభుత్వ తప్పులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారికి రెడ్ బుక్ రాజ్యాంగంలో రక్షణ లేకుండా పోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు గాలికిలి ఎగిరిపోయాయని, ఈనెల 9న అర్ధరాత్రి వేళ గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామ వైయస్సార్ సీపీ ఎంపీటీసీ కల్పన ఇంటికి పోలీసులు వచ్చారు. మహిళ అని కూడా చూడకుండా క్రూరంగా వ్యవహరించారు. ఆమెను అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారు. తనకు కనీసం దుస్తులు మార్చుకునే సమయం ఇవ్వాలని ప్రాధేయపడినా అందుకు పోలీసులు నిరాకరించా దారుణంగా ప్రవర్తించారని బాధితురాలు వాపోయింది. పోలీసులు ఆమెను నైటీ ధరించి ఉండగానే బలవంతంగా తీసుకువెళ్లారు. ఏకంగా 20 మంది పోలీసులు తమ ఇంట్లోకి చొరబడి టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేసిలి తీసుకెళ్లారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియా యాక్టివిస్ట్ కర్రి భాస్కర్, మరో వైయస్సార్ సీపీ మహిళా కార్యకర్త మహాలక్ష్మి, ఆమె కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారు. లఅలాగే సోషల్ మీడియా యాక్టివిస్ట్ కర్రి భాస్కర్, మరో వైయస్సార్ సీపీ మహిళా కార్యకర్త మహాలక్ష్మి, ఆమె కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారు. నాదెండ్ల మండలం గురిజవోలు గ్రామంలో మానుకొండ వారి పాలెంగ్రామానికి చెందిన శ్రీకాంత్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టు సందర్భంగా కోర్టుల ఆదేశాలనూ బేఖాతరు చేస్తూ చట్టానికి తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. పోలీసులు చేస్తున్న ఈ దుర్మార్గాలను ఎల్లోమీడియా, ఎల్లో పత్రికలు వక్రీకరిస్తూ, తాము ఎలా వార్తలురాస్తే, అవే నిజాలు అనుకోవాలని, తాము ఏ పద్ధతి చెప్తే, దాన్నే చట్టంగా చూడాలని ఒక వితండవాదాలను జనంమీదకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారు అనిఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు.

## కుట్టు మిషన్ల పేరుతో కూటమి ప్రభుత్వం దోపిడి

**బీసీల పేరుతో 245 కోట్ల స్కాం**

**బిసీలకు కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు మరి కూటమి నాయకులకు స్కీముల్లో స్కాములా**

**అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో టిడిపి కుట్టుమిషన్లు స్కాంపై అమలాపురంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. గడియార స్తంభం సెంటర్లో కుట్టుమిషన్ల వ్యవహారంపై నిరసన కార్యక్రమం నిర్వహించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , అమలాపురం పార్లమెంటరీ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి




,మాజీ మంత్రి విశ్వరూప్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు , పిల్లి సూర్యప్రకాష్ ,పినిపే శ్రీకాంత్,గన్నవరపు శ్రీనివాసరావు,మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, జడ్పీ చైర్మన్ విపత్తి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి , పితాని బాలకృష్ణ, జిల్లా ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఉంగుటూరు మాజీ శాసన సభ్యుడు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ ఛైర్మన్ గా నియమించడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉంగుటూరు శాసనసభ్యుడిగా వ్యవహరించిన గన్ని వీరాంజనేయులు గత ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని భావించగా, కూటమి పొత్తులో భాగంగా ఉంగుటూరు సీటు త్యాగం చేసినందుకు ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా అధినాయకత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులకు కీలక పదవి ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చిందని ఎంపీ పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఎంపీ స్పష్టం చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన గన్ని వీరాంజనేయులుకు పదవుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత లభించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆప్కాబ్ చైర్మన్ గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మామిడి పండ్లతో బాలత్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ

ప్రజాభూమి భీమవరం



పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో సోమవారం అమ్మవారికి మామిడి పండ్లతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నంద్యాల నాగ రామచంద్ర రవివర్మ దంపతులు, నైనాలశెట్టి లీల సుబ్రహ్మణ్య ప్రసాద్ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మామిడి పండ్లతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను అరికట్టడంలో భారత ప్రధాని మోడీ చేస్తున్న కృషి అద్వితీయం

భీమవరం ప్రజాభూమి



పాక్ ఉగ్రవాదులను అరికట్టడంలో భారత ప్రధాని మోడీ చేస్తున్న కృషి అద్వితీయమని, పాకిస్తాన్ ఉగ్రవాదులు మన భారత సైనికుల దాడికి భయపడి పారిపోతున్నారని, ఇది యావద్భారతం హర్షించదగ్గ విషయమని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం కేజీఆర్ఎల్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి మెంటే మనోహర్, సంయుక్త కార్యదర్శి అరేటి ప్రకాష్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన సైనికులు అనుక్షణం పాక్ ను ముట్టడించడమే ధ్యేయంగా రణరంగంలో చేస్తున్న యుద్ధం భారతదేశ సాహసం భారతీయుల దేశభక్తి నిరూపిస్తోందని అన్నారు. పాకిస్తాన్ ను తుడముట్టించడమే ధ్యేయమని అన్నారు. అనంతరం పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి, ప్రిన్సిపాల్ ఇంటి శ్రీరామ చంద్రమూర్తి, పిజి డైరెక్టర్ డా తోట రామ్మూర్తి, డా ఎం గంగాధర్ రావు, లక్ష్మి ఛాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సు వ్యవస్థకు ఆదర్శం ఫ్లారెన్స్ నైటింగేల్

భీమవరం ప్రజాభూమి



నర్సు వ్యవస్థకే ఆదర్శం ఫ్లారెన్స్ నైటింగేల్ అని, తాను ఉన్నత కుటుంబంలో జన్మించినా నర్సింగ్ వ్యవస్థను ఎన్నుకొని లక్షలాది మందికి నర్సుగా సేవలు అందించిన ఫ్లారెన్స్ నైటింగేల్ చిరస్మరణీయురాలని సెయింట్ మేరీస్ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డా గ్రేసమ్మ అన్నారు. ఫ్లారెన్స్ నైటింగేల్ జయంతి వేడుకలను శ్రీవిజ్ఞానవేదిక ఆద్వర్యంలో సెయింట్ మేరీస్ ఆసుపత్రిలో నిర్వహించారు. గ్రేసమ్మ మాట్లాడుతూ తన జీవితాన్ని రోగుల సేవకే అంకితం చేసిన ఫ్లారెన్స్ నైటింగేల్ రోగుల పాలిట ఒక వరమని అన్నారు. నిర్వహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రోగులపాలిట దైవస్వరూపంగా వుండే నైటింగేల్ యుద్ధ సమయాలలో క్షతగాత్రులును వెతుక్కుంటూ వెళ్ళి వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడిన మహోన్నత మూర్తి ఫ్లారెన్స్ నైటింగేల్ అని అన్నారు. నైటింగేల్ జయంతిని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించుకోవడం గొప్ప విశేషమని అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సిస్టర్ అనిత్, వైద్యులు డా సిమిలి, సీనియర్ నర్సులు సిస్టర్ జెర్రీ, సిస్టర్ సెల్వ, అనసూయ, వరలక్ష్మి, నిర్మల, జ్యోతి లను సత్కరించారు. అనంతరం కుక్కల బాల సౌజన్యంతో రోగులకు నర్సులకు మామిడి పండ్లు, అరటిపళ్ళు ను అందించారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సాలువాలతో సత్కరించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మంచినేని శ్రీనివాసరావు సహా పలువురు కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తపస్వి యోగి సిద్ధరామయ్య సిద్ధాశ్రమంలో ధ్యాన మందిరం ప్రారంభం

## నూతన ధ్యాన మందిరం ప్రారంభించిన మల్లిసాల స్వామీజీ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం, మల్లి సాల గ్రామం శివారుణ శ్రీశ్రీశ్రీ తపస్వి యోగి సిద్ధరామయ్య సిద్ధాశ్రమంలో నూతన ధ్యాన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమం స్వామీజీ మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి ఇక్కడ ఒక ఆశ్రమాన్ని స్థాపించి ఆ ఆశ్రమంలో నేను తపస్సు చేస్తున్నానని, ఈ ప్రాంతంలో కొన్ని వందల మంది ధ్యానం చేసుకునే విధంగా ఒక ధ్యాన మందిరాన్ని నిర్మించాలని 5 ఎకరాల స్థలాన్ని తీసుకున్నానన్నారు. ఈ ఐదు ఎకరాల స్థలంలో 100 అడుగుల వెడల్పు, 24 గదులతో, 111 అడుగుల ఎత్తు గల ధ్యాన మందిరం నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఈ ధ్యాన మందిరంలో ఎన్నో వేల మంది ధ్యానం చేసి భగవత్ మార్గంలో నడవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మల్లి సాల గ్రామ పెద్దలు, యోగులు, యావత్ భక్తులందరూ ఈ ధ్యాన మందిరం, విశ్వ విజ్ఞాన విద్యాలయం స్థాపనకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లి సాల గ్రామం పెద్దలు, యోగులు, స్వామీజీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటుసారా తయారీని విడిచిపెట్టిన వారిజీవితాల్లో నవోదయం..

**ప్రత్యమ్నాయ ఉపాధికల్పనకు చర్యలు..**

**వారంరోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలి..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర్ణంగా స్వస్తిపలికిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచిపెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ, వ్యవసాయ, ఉద్యానశాఖ, పశుసంవర్ధకశాఖ, సెట్ వెల్, స్కిల్ డెవలప్ మెంట్, జిల్లా పరిశ్రమల శాఖ, బి.సి. కార్పోరేషన్, తదితర శాఖల అధికారులు ఎక్సైజ్ అధికారులతో చర్చించి వారంలోగా తుది జాబితా తయారుచేసి నాటుసారా తయారీకి స్వస్తిపలికిన కుటుంబాలకు జీవనోపాధి మార్గం చూపించాలని ఆదేశించారు. ఆకుటుంబాల అందరిని సమావేశ పరిచి వారు ఏ ఉపాధిమార్గం ఎంచుకున్నారో జాబితా రూపొందించాలన్నారు. ఆయా పధకాలకు సంబంధించి వారికి రుణాలు ఇప్పించేందుకు ఎల్డిఎమ్ తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీదారులలో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురావాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, లైజన్ ఆఫీసర్ షేక్ రమేష్, పలువురు ఎక్సైజ్ సిఐలు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, పాల్గొన్నారు.

# మాకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో : జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



మాకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో అంటూ మండవల్లి గ్రామంలోని హిందూ మాస్టిన్ కులానికి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. మా చదువులు కాపాడండి. మా భవిష్యత్తును రక్షించండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి వినతిపత్రం అందజేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆమె ఆర్డీవోకి ఆదేశాలు జారీ చేశారు.

ముందుగా జరిగిన ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాలుగా మండవల్లిలో హిందూ మాస్టిన్ షెడ్యూల్ కులమునకు సంబంధించిన 100 కుటుంబాలకు పైగా కూలి పనులు, ఇతర వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ఉండగా గుడివాడ ఆర్డీవో హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత కైకలూరు నియోజకవర్గం ఏలూరుజిల్లా పరిధిలోకి వచ్చిన నాటినుండి వీరికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు చదువులకు, వివిధ ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చర్యలు చేపట్టి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా బాధితుడు బి.రాముడు మాట్లాడుతూ హిందూ మాస్టిన్ షెడ్యూల్ కులమునకు చెందిన మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడం వలన నష్టపోతున్నామని, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నామని మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధుల చంటి, బుద్ధుల అస్మిత, ఎన్. రిషిత, బి.వెంకటరమణ, ఎన్. తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

## సిపిఐ దాని అనుబంధ సంఘాల పిలుపు

ప్రజాభూమి, వేలేరుపాడు



ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐ ఎఫ్ టి యు సంఘాల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా నాయకులు కారం దారయ్య, సిఐటియు మడివి దుర్గారావు మాట్లాడుతూ, ప్రజా శ్రేయస్సు కోరుతూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు అందరూ మద్దతు పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను అనేక ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. దేశవ్యాప్త సమ్మె ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ఉండాలన్నారు. కార్మికులు, ఉద్యోగులు, వ్యవసాయ కూలీలు, రైతులు వ్యాపారస్తులు అందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ధర్మాల రమేష్, ఏఐటియుసి జిల్లా నాయకులు కౌవులూరి సైదా, రమాదేవి, వెంకటలక్ష్మి, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కురిమెల్ల శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి బోగారి వెంకటేశ్వర్లు, స్విపర్ల జిల్లా నాయకురాలు పిట్టా ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజా భూమి జగ్గంపేట




సమస్యలపై ఈ నెల 20న నిర్వ హించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజ యవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు కోరారు. ఈ సందర్భంగా సోమవారం జగ్గంపేటలోని జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద నుంచి కాకినాడ మెయిన్ రోడ్డు మీదుగా రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న లేబర్ చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు చట్టాలుగా అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పాకిస్తాన్తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని దేశప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. నూతన వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారిన కార్పొరేట్ సంస్థలకు భూములను అప్ప గించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని కార్మికచట్టాలు యథాతథంగా కొనసాగిం చి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు, నాగులపల్లి అచ్చ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉద్యమించి మహిళా హక్కులు సాధించుకుందాం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.






స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ మన దేశంలో మహిళలకు పూర్తిస్థాయి వైద్యమందించడంలో, రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనకబడుతున్నాయని, ఐక్యంగా ఉద్యమించి మహిళా హక్కులు సాధించుకుందామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ నాయకురాలు డి రమాదేవి అన్నారు. రెండు రోజులుగా ఐద్వా ఆధ్వర్యంలో సున్నంవారి గూడెం గ్రామంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తి లక్ష్యాలు కలిగిన ఐద్వా పతాకాన్ని ఐద్వా సీనియర్ నాయకురాలు రంగమ్మ ఎగురవేశారు. అనంతరం మొదటిరోజు సోమవారం నాడు ఐ.పద్మ ప్రిన్సిపల్ గా వ్యవహరించిన క్లాసులో "మహిళల హక్కులు చట్టాలు వర్తమాన రాజకీయాలు" అనే అంశంపై ఐద్వా కేంద్ర నాయకురాలు డి.రమాదేవి మాట్లాడుతూ, మహిళలు వివిధ రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యల పైన అవగాహనతో ఉండాలని, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ముందుండి రాణించాలని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ మహిళల కష్టాలు మాత్రం మారడం లేదని గిరిజన ప్రాంతాల్లో హాస్పిటల్ కి వెళ్లాలంటే డోలి మోతలే దిక్కవుతున్నాయని, పౌష్టికాహారం లేక అనేక ఆరోగ్య సమస్యలను మహిళలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న పెట్టుబడిదారీ విధానాల వలన నిరుద్యోగం ఆర్థిక వెనుకబాటు పెరిగిపోతుందని, అందరికీ సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించబడే సోషలిస్టు సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మహిళలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడం కోసం పౌష్టికాహారం అందరికీ అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, మహిళా చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని, వివిధ రంగాల్లో మహిళలు ముందుండి రాణించేలా మహిళలకు ప్రభుత్వాలు చేయూత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణి ఐద్వా నాయకులు సున్నం పార్వతి, ముర్రం రంగమ్మ, సర్పంచులు పూణెం సరోజినీ, వెట్టి.లక్ష్మి, కారం బుచ్చమ్మ, బుగ్గ వెంకమ్మ లు మాజీ ఎంపీపీ సున్నం.నాగమ్మ, మడకం దారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని పలుచోట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణాలు సోమవారం వైభవంగా జరిగాయి. శబరి గోదావరి సంఘమ తీరాన మండల పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామం వద్ద వెలసీయున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలైన ఏకీది వద్ద ఒకచోట, నడివీధి వద్ద ఒకచోట, దిగువిధీ వద్ద ఒక చోట, అదేవిధంగా గోదావరి నది తీరంలో గల పాత రాజుపేట గ్రామంలో పురాతన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద ఒక చోట, రాజుపేట కాలనీ గ్రామం వద్ద ఒకచోట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్స వములు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు వేకువజాము నుంచి శబరి గోదావరి సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం కొత్త బట్టలు ధరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద, ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం మంచినీళ్లను ఏర్పాటు చేశారు. అలాగే మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని టెంట్లు కుర్చీలను భక్తులకు ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా పూలతో రంగురంగుల కాగిత అలంకరణలతో కళ్యాణ మండపాలని అలంకరించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అభిజిత్ లగ్నమందు వేద పండితుల మంత్రాచారాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తుల అర్చద్వానాలతో స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేసి, పలు ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



## తాడేపల్లిగూడెంలో పర్యటించిన వై సి పి నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

మాజీ ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ నివాసంలో నరసాపురం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు బేటి అయ్యారు. కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలో ముఖ్య నాయకులతో ముదునూరి సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వం అధికారం చేపడుతుందని,ఈ నియోజకవర్గంలోకొట్టు సత్యనారాయణ నాయకత్వంలో,నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు.ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలి,కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మురళిరాజు పేర్కొన్నారు.గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నాయకులందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన పోరాడాలని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు నిరంతరాయంగా పారదర్శకంగా అమలు అవ్వాలంటే ఒక్క వైసీపీ ప్రభుత్వం,జగన్మోహన్రెడ్డి వల్లే సాధ్యపడుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మురళి రాజు కోరారు.పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడి పని చేసే ప్రతి నాయకుల,కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి 2.0 పరిపాలన ఉంటుందని తెలియజేశారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను, నాయకులను గుర్తించి రివిజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మరియు ముఖ్య నాయకుల సూచనలతో రాష్ట్ర పార్టీకి తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు,సభ్యులు,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తైక్వాండో ఓవరాల్ ఛాంపియన్గా పిఠాపురం విద్యార్థులు





ప్రజా భూమి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం భాష్యం హైస్కూల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 3వ ఓపెన్ తైక్వాండో పోటీలు జరిగాయి ఈ పోటీలను పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారు ప్రారంభించారు ఈ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నల మూలల నుండి 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు పోటీల అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ రమన్న రాజు సభ్యులు ఇమ్మిడి శెట్టి నాగేంద్ర కుమార్ చైతన్య కౌన్సిలర్లు అల్లవరపు నగేష్ రాయుడు శ్రీనుబాబు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా భాష్యం స్కూల్ విద్యాసంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ జోనల్ ఇంచార్జ్ గోవిందరాజులు పిఠాపురం భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ వేణు విజేతలను అభినందించారు ఈ పోటీలో నిర్వహణ కార్యదర్శి పి లక్ష్మణరావు తెలిపారు

## ఘనంగాసోమలమ్మ అమ్మవారి7వ వార్షికోత్సవం, జాతర మహోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట




కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రాజమండ్రి రోడ్డు గవర్నమెంట్ హై స్కూల్ సోమాలమ్మ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి సప్తమ (7వ) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు, విశిష్ట అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శత పౌర్ణమి మహా హోమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ కమిటీ సభ్యులు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మడివరపు లలిత బాబు, ఆధ్వర్యంలోఅంగరంగ వైభవంగా మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం చేతుల మీదుగా జాతర మహోత్సవములు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ 9 శుక్రవారముల సోమలమ్మవారి ముడుపు పూజ చేసినచో కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని మొదటి శుక్రవారం ముడుపు కట్టి అమ్మవారి వద్ద ఉంచి తొమ్మిది శుక్ర వారాలు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ఆఖరి శుక్ర వారం ఆ ముడుపును పాముల వేయాలని అన్నారు. సోమలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములుడీజే సౌండ్ బాక్స్ లతో, మిరిమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో, బాణాసంచా కాల్పులతో గరగల నృత్య ప్రదర్శన, చండా వాయిద్యములు, కాళికా నృత్య ప్రదర్శనలు, గోవిందా నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం వేలాది మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించినటిడిపి నేతలు

### ఈ వారం అన్న క్యాంటీన్ దాత శ్రీదేవి స్వీట్ స్టాల్ అధినేతస్వర్గీయ మజ్జి అప్పారావు (బాలు) జ్ఞాపకార్థం

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన స్వర్గీయ శ్రీదేవి స్వీట్ స్టాల్ అధినేత స్వర్గీయ మజ్జి అప్పారావు (బాలు) జ్ఞాపకార్థం శ్రీదేవి స్వీట్ స్టాల్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు పిలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని భద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి రాధా, దేగల సత్తిబాబు, ఎండి కాజా, మంతెన రఘురామరాజు, కింగం రామకృష్ణ, రామకృష్ణ యాదవ్, పుర్రె వీరబాబు, వానశెట్టి శ్రీను, పాల్గొన్నారు.

## నేడు టిటిడిసి లో జాబ్ మేళా...

ప్రజా భూమి సామర్లకోట :

సామర్లకోట పట్నంలోని జిల్లా మహిళా సాధికార సంస్థ ఆయన టిటిడిసి శిక్షణ కేంద్రంలో ఈనెల 13వ తేదీ మంగళవారం నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ డైటెక్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ, శ్రీ గోపాల్ ఆటోమేటివ్ కంపెనీల్లో ట్రైనీ టెలికం ఇంజనీర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, అకౌంటెంట్లు డీజిల్ మెకానిక్ లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డైటెక్ కంపెనీ ట్రైనీ టెలికం ఇంజనీర్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ డిప్లమో విద్యార్హత గల యువతీ యువకులు అర్హులు అన్నారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లకు ఇంటర్ ఐటిఐ డిగ్రీ విద్యార్హత గల యువతీ యువకులు అర్హులన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు వారి ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో, వారి విద్యార్హతల పత్రాలతో ఉదయం 9 గంటలకు టిటిడిసిలో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 9030924569, 8919868419 నంబర్లలో సంప్రదించాలని పిడి శ్రీనివాస్ తెలిపారు.

## యనమల రామకృష్ణుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



సీనియర్ టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు వందేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆయన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆకాంక్షించారు.రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఆర్థిక,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నియోజకవర్గ టిడిపి శ్రేణులతో కలిసి తేటగుంటలో గల యనమల గెస్ట్ హౌస్ లో యనమలను కలుసుకొని పుష్ప గుచ్చం అందించి,శాలువా కప్పి ఘన సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఒకే పార్టీలో ఉంటూ రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని జనం మెచ్చిన నాయకుడిగా యనమల రామకృష్ణుడు పేరొందారని కొనియాడారు.యనమల 42 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో వివిధ పదవులు, హోదాల్లో కొనసాగడం జరిగిందని, తుని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని, రాష్ట్రానికి యనమల మరిన్ని సేవలు అందించాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత వెన్నా ఈశ్వరుడు (శివ),సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షులు గొంతిన సురేష్,ప్రత్తిపాడు సిహెచ్సి అభివృద్ధి కమిటీ సభ్యులు వెలుగుల నాని,నాయకులు కొమ్ముల కన్నబాబు, అంబటి రాంబాబు,సాధనాల లక్ష్మీబాబు,బస్వా ప్రసాద్,అమరాది వెంకటరావు,బద్ది రామారావు,కొప్పన నాని అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ౨౦ మంది పేద ప్రజలకు ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం ప్యాకెట్లు పంపిణీ

**తనకు కల్గిన దానిలో ఎంతో కొంత పేద ప్రజలకు సహాయం చేయాలి అనే దృక్పథం తో ముందుకు వెళ్ళు తున్న ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ ఏ ఈ సూర్యనారాయణ**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద 20 మంది పేద ప్రజలకు ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం ప్యాకెట్లు సోమవారం పంపిణీ చేసిన ఏఈ డి. సూర్యనారాయణ తన ఉదార్థాను చాటుకున్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రికి పేద ప్రజలకు వస్త్ర దానం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసే వాడ్ని అని ఇదే కోవలో ఏలేశ్వరం విద్యుత్ శాఖ కార్యాలయం లో పదవీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి ప్రతి శివరాత్రికి ఈ కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. అలాగే తనకు కలిగిన దానిలో ఏదో రూపాన పేద ప్రజలకు సహాయం చేయడం వల్ల వారి ఆశీర్వాదాలు నిండుగా ఉంటాయని తన నమ్మిక అని చెప్పారు. కేవలం పండగల సమయాల్లోనే కాకుండా అప్పుడప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తన చిన్ననాటి జీవితాశయం అని ఏఈ న ూ ర్య నా రా య ం ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తన సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను, లైన్మెన్ ప్రకాష్, గ్రామానికి చెందిన 20 పేద ప్రజలు పాల్గొన్నారు

## మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో కోటనందూర్లో యనమల జన్మదిన వేడుకలు

ప్రజాభూమి తుని



కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఆర్థిక శాఖ మాత్యులు యనమల రామకృష్ణుడు 74వ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలుపులమ్మ తల్లి లోవ దేవస్థానం చైర్మన్ పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ అంకం రెడ్డి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి యనమల రామకృష్ణుడు పుట్టినరోజు వేడుకలకు తెలుగుదేశం పార్టీ వీర అభిమాని కోటనందూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, వారి కుమారుడు టిడిపి యువ నాయకుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ వెలగా వెంకట కృష్ణారావు సమకూర్చిన బారికేక్ కట్ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వృద్ధులకు పండ్లు రొట్టె పాలు పండ్ల రసం పంచారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుముకగా పార్టీ యొక్క కార్యకలాపాలలో వ్యూహకర్తగా సంక్షేమానికి ఆర్థిక వనరుల సమపార్ధకుడిగా 42 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని అలాంటి మహనీయుని పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతాలకు రూపకర్తగా ఎన్నో ఒడిదుడుకులకు నిలదక్కుకొని పార్టీని కష్టకాలం నుండి కాపాడిన వ్యక్తి అని పార్టీలో ఎంతోమంది ఈయనను ఆదర్శంగా తీసుకొని సలహాలు సంప్రదింపులు కొనసాగిస్తున్నారని అలాంటి వ్యక్తి మన నియోజకవర్గంలో ఉండడం మన అదృష్టం అని ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం తేటగుంట పార్టీ కార్యాలయంలో జరుగు జయంతి వేడుకలలో పాల్గొని తుని పట్టణంలో జరుగు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు వైస్ చైర్మన్ మేడపు రెడ్డి జోగు బాబు , అంకంరెడ్డి బుల్లిబాబు రుత్తల సత్య సీతయ్య,గింజల చల్లారావ్, అంకం రెడ్డి వెంకటేష్, చింతకాయల రవి, బోడపాటి సత్యనారాయణ, వేగి గోపి, గెడ్డంకొండయ్య నాయుడు, గాది రాము, సామినేడి కృష్ణార్జున , బొంటుపలి వెంకటేశ్వరరావు, మాతిరెడ్డి బాపురాజు, లవడు స్వామి నాయుడు, పోతల సూరిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, ఎర్ర చిన్న సత్యనారాయణ, షేక్ నవాబు జానీ, పంపన బోయిన శివన్నారాయణ, పంపన బోయిన ఎర్రయ్య ,నందిక జాన్ విక్టర్, నందిక నాని, కడితి నూకరాజు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన మహిళను,మోసం చేసిన కోప్పిశెట్టి రాజును తక్షణం అరెస్ట్ చేయాలి

**ఏలేశ్వరం బాలాజీ చౌక్ వద్ద సిపిఐ ఎంఎల్ అనుబంధ ఆదివాసిగిరిజన సంఘం నాయకత్వంలోనిరసన**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం, మర్రి వీడు పంచాయతీ పరిమితడక గ్రామ గిరిజన మహిళ ప్రేమ పేరుతో మోసం చేసిన శారీరకంగా అనుభవించి వదిలిన ఆనంద్ నగర్ కాలనీ కి చెందిన కొప్పిశెట్టి రాజు ని అరెస్ట్ చేసి తనకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆ మహిళ అతని ఇంటి వద్ద కూర్చొని సోమవారం నిరసన తెలిపింది. ఈ సంఘటన కి సంబందించి సి పి ఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ వద్ద సోమవారం సాయంత్రం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏలేశ్వరం మండలం పరిమితడక గ్రామ శివారు ఆనంద్ నగర్ కాలనీకి చెందిన కొప్పిశెట్టి రాజు అనే వ్యక్తి గిరిజన మహిళా ని తన భర్త నుండి విడదీసి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా 3 సంవత్సరాలు వాడుకుని చివర కు కొండదాన నిన్ను చంపుతానంటూ భయభ్రాంతులకు గురిచేసి మరొకరి తో పెళ్లి సిద్ధం అయ్యాడు. అదే గ్రామానికి చెందిన కస్తూరి నూకరాజు కుమార్తె నైన తనని సాబే చిన్న అప్పారావు కుమారుడు వీరబాబు తో వివాహం జరిగిందని ఆ మహిళా తెలిపింది . అయితే కొప్పిశెట్టి రాజు తనకి మాయ మాటలు చెప్పిలోబర్చుకొని ఆమె భర్త నుండి విడదీసి మూడు సంవత్సరముల నుండి అదే గ్రామానికి ఆనంద్ నగర్ కాలనీ చెందిన కోప్పిశెట్ట రాజు పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా సహ జీవనం గడుపుతూ మూడు సంవత్సరాల నుండి జీవిస్తానని తెలిపింది. అతని ని నమ్మి చివరకు మోస పోయనని ఆమె ఆరోపించారు. ఈనెల ఎనిమిదో తేదీన ఏలేశ్వరం గ్రామానికి చెందిన లింగవరం కాలనీ లో ఉంటున్న అనుసూరి గంగమ్మ గారి కుమార్తె శ్రావణి నితో వివాహం చేసుకొని తనకి అన్యాయం చేసాడని ఆ గిరిజన మహిళా వాపోయింది. తనని పెళ్లి చేసుకుంటానని ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఐదు నెలల క్రితం పూచికత్తులు కూడా వ్రాసి ఇచ్చాడని ఆమె తెలిపింది. చివరకు అతను ఒక ప్లాన్ ప్రకారం తనని అడ్డు తొలగించుకునేందుకు తనను చంపెందుకు కూడా ప్రయత్నం చేస్తూ ఉండేవాడని దరిమిలా ఏలేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. అతని చేసే మోసాన్ని గ్రహించలేకపోయానని తాను గట్టిగా మాట్లాడితే నీ దిక్కున్న చోట చెప్పుకో అని కులం పేరుతో అనేకసార్లు దూషించాడని ఆమె తెలిపింది. పెళ్లి చేసుకోను నాకు మోజు ఉన్నప్పుడు వస్తాను ఉంపెడు గతేగా ఉంచుకుంటాను. అంటూ నన్ను వేధించి మోసం చేసి ఆదివారం రాత్రి పరింతడక గ్రామం ఆనంద నగర్ కాలనీ లో శ్రావణి అనే అమ్మాయితో ఫస్ట్ నైట్ కార్యక్రమం జరుపుతుండగా తనకు కోప్పి చెట్టి రాజు మోసం చేసినట్లు గ్రహించి అతనిఇంటి వద్దనే బాధితురాలు దీక్షగా నిరసన తెలుపుతుండగా ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు వచ్చి గొప్ప శెట్టి రాజుని తీసుకుని వెళ్లారని ఆమె చెప్పారు. అతనికి సహాయం చేస్తూ సహకరించిన బంధువులను పెద్దలను నేరస్తులను అరెస్టు చేయలేదని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రెడ్డి ఆనందపాల్ ఆరోపించారు. గిరిజన మహిళలను. ప్రేమ పేరుతో మోసం చేసి భర్తల దగ్గర నుండి విడదీసి మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న వ్యక్తిని గిరిజన చట్ట ప్రకారంగా తక్షణం అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు సోమల కొసల కస్తూరి వీరబాబు నాని శెట్టి పెద్ద సత్తిబాబు. కస్తూరి నూకరాజు నాగులపల్లి సంకురు తదితరులు పాల్గొన్నారు.

## సింగరమ్మతల్లి ఆలయ అర్చకురాలికి న్యాయం చేయాలి



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట, గోకవరం మండలాల సరిహద్దుల్లో ఉన్న సింగారమ్మతల్లి ఆలయ అర్చకురాలికి న్యాయం చెయ్యాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగు పాటి అర్జునరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం జగ్గంపేటలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అర్జున్ రావు మాట్లాడుతూ ఆలయంలో అర్చకురాలిగా పనిచేస్తూ ఎన్నో దశాబ్దాలు నుంచి ఆలయ అభివృద్ధి పనులు చూస్తున్న వట్టికూటి సీతామహాలక్ష్మి ఇంటిని, కిరాణాషాపును ఇటీవల మల్లిసాలకు చెందిన టీడీపీ నాయకులు తొలగిం చారన్నారు.

అర్చకురాలు సీతామహాలక్ష్మి జీవనాధారం పొందుతున్న కిరణా షాపును, ఇంటిని కొందరు రాత్రికి రాత్రే ధ్వంసం చేశారని, ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తామని బెదిరించారన్నారు. ఈ ఘటనపై గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలే దన్నారు.దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిసారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఆలయ అర్చకురాలు సీతా మహాలక్ష్మి మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జక్కం పూడి రాజా, నాగులపల్లి అచ్చారావు, దిమ్మిడి అప్పారావు, సిద్ధాబత్తుల అప్పారావు, ఆలయ అర్చకురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# అమలాపురం అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం నుండి బొబ్బర్లంక రహదారి కిమీ 1/10 నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణం (ఈదరపల్లి వంతెన), ఈదరపల్లి బ్రిడ్జి నుండి ముక్కామల లాకు రహదారి కి మీ 2/2 నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సోమవారం టిడిపి ఎంపికూటమి నాయకులతో కలసి భూమి పూజ చేశారు. నాలుగు కోట్లతో చేపట్టే ఈ పనులు రహదారులు, భవనాల శాఖ తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తోందన్నారు. మరో అయిదు వంతెనలనిర్మాణపనులు కుడా వచ్చే ఏడాది చెపడతామన్నారు. అమలాపురం పట్టణం 63 అడుగులు వెడల్పు చేయడానికి 80 కోట్లు రూపాయల అవసరమని నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. అమలాపురం పార్లమెంట్ సభ్యుడు గంటి హరీష్ మాడురీ మాట్లాడుతూ అమలాపురం అభివృద్ధి లో తన వంతు కృషి చేస్తాను అన్నారు. ఆభివృద్ధికి అవసరమైన నిధులు రాబట్టి అంబేద్కర్ కోనసీమ జిల్లాను రాష్ట్రంలోనే అన్ని వసతులు గల జిల్లాగా అభి వృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో డిసిఎంఎస్ అధ్యక్షులు పెచ్చేట్టి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు, నల్లా పవన్ పొలమూరి ధర్మపాల్ బండారు వెంకటేశ్వర రావు అధికారి జయలక్ష్మి పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో అమరుడైన మురళీనాయక్ కు నివాళులు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో ఆపరేషన్ సిందూర్ లో అమరుడైన అగ్నివీర్ జవాన్ మురళీ నాయక్ కు వైసిపి శ్రేణులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ నాయకత్వంలో మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భరతీయులందరిని రక్షించేందుకు ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ జక్కంపూడి విజయలక్ష్మి జిల్లా పార్టీ అధ్యక్షులు జగ్గి రెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్లు డాక్టర్ శ్రీకాంత్ గొల్లపల్లి సూర్య రావు గన్నవరపు శ్రీనివాసరావు పిల్లి సూర్య ప్రకాష్ మాజీ ఎం.పి అనురాధ మాజీ ఎం.ఎల్.ఏ రాజేశ్వరి జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి చెల్లుబోయిన శ్రీనివాసరావు మట్టపర్తి నాగేంద్ర సంసాని నాని అర్జీదారులు పాల్గొన్నారు.

# ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు ఆదర్శం. పలువురు నర్సులకు సన్మానం.

ప్రజాభూమి,రామచంద్రాపురం.



ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న నర్సులు సేవలు వెలకట్టలేని మంత్రి తండ్రి సత్యం అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలో ఏరియా ఆసుపత్రి నందు పనిచేస్తున్న నర్సులను ఆయన ఆసుపత్రి సూపర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ నర్సుల ఆరాధ్య దైవం 'ఫ్లోరెన్స్ నైటింగేల్ ' జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లేడీ విత్ ది లాంప్ గా పేరు గాంచిన "ఫ్లోరెన్స్ నైటింగేల్" సేవలు నేటితరం నర్సులు అందరికీ ఆదర్శనీయమని, రోగుల ఆరోగ్య పరిరక్షణలో మీ సహకారం మరువలేనిదన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నర్సులు ప్రేమ,దయ, కరుణ, జాలి కలిగి ఉండాలన్నారు. అనంతరం పలువురు నర్సులను పూలమాలలు, దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ చక్రధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రదలు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది మా నర్సులు– మన భవిష్యత్తు అనే నినాదంతో వారి సంరక్షణ, ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.తొలుత ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# భీమేశ్వరుని సన్నిధిలో సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్రా.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఆంధ్రప్రదేశ్ సీఎం సెక్రటరీ ఐఏఎస్ అధికారి కార్తికేయ మిశ్రా శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు . ఏమి అరకు సోమవారం ఆయనకు దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గ భవాని ,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థం ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమం లో ఆయన వెంట రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల , ఎమ్మార్వో బి. మృత్యుంజయ రావు ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# పల్లెల్లో రహదారులకు మహర్దశ. కార్మిక శాఖ మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.

పల్లెల్లో రహదారులకు మహర్దశ పట్ట నున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారంరామచంద్రపురం మండలం ఆదివారపు పేట గ్రామంలో తాళ్లపొలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆదివారం పేట గ్రామం వరకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల నుండి కోటి రూపాయల అంచనా వ్యయంతో తలపెట్టిన రహదారికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులు పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు రహదారులు నిర్మాణం కోసం భూమి పూజలు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తగిన ప్రాధాన్యతనిస్తూ రోడ్డు నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి గత వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో చేయలేకపోయిందని జూన్ 4 వ తారీఖున ఈ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి ని సగర్వంగా తెలియజేస్తానని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, ఎంపీడీవో పద్మజ్యోతి, కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, గౌరీ శంకర్, సర్పంచ్ దొరబాబు, అధికారులు ప్రజా ప్రతినిధులు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





# పదే పదే ఒక సమస్యపై అధికారులు వద్దకు రాకుండా పరిష్కార మార్గం చూపాలి

ప్రజాభూమి అమలాపురం

ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే అర్జీలను రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బివిఎన్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బివిఎన్ రాజకుమారిపిడి డ్వామా మధుసూదన్స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇన్చార్జి నోడల్ ఆఫీసర్ ఎస్ టి వి రాజేశ్వరరావు కలెక్టరేట్ ఏఓ విశ్వేశ్వరరావు అర్జీదారుల నుండి సుమారుగా 215 అర్జీలను స్వీకరించారు. ఈ



సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతోపరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా వ్యక్తిగతంగా అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకోవడం, క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గురించి మాట్లాడడం, సమస్యను పరిష్కరిం చలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి డి మమ్మీ, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర , డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్, ఎస్ ఈ పిఆర్ రామకృష్ణారెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సోమవారం మే 12 వ తేదీన యధావిధిగా పిజిఆర్ఎస్

**వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా పౌర సేవలు పొందవచ్చు**

**టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సమస్యలు తెలియ చేసే, పరిష్కార స్థాయి తెలుసుకునే అవకాశం**

**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజా సమస్యలు పరిష్కార కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ మే 12 వ తేదీ సోమవారం రోజున జిల్లాలో యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం 1100 మీకోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రంలో మే 12 ఉదయం 10. గంటల నుంచి మ.1.గంట వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.



ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు. మీకోసం ద్వారా నమోదు చేసిన ఫిర్యాదు యొక్క స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు.. సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు పౌర సేవలు అందుబాటులో తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. నీటి తీరువా , తదితర పన్నుల చెల్లింపులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చెల్లించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ పరమైన సేవలు అందుబాటులోకి రావడం వల్ల అధికారులు చూట్టు తిరిగే అవసరం లేకుండా మీ మొబైల్ ఫోన్ కే ఆయా సేవలు అందుబాటులోకి తీసుకుని రావడం విశేషం అన్నారు.

# వినికిడి లోపం చిన్నారులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ

## కార్మిక శాఖ మంత్రి శుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం.

వినికిడి లోపంతో ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. సోమవారం రామచంద్రపురం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని భవితా కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు ఆలింకో సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గంలో కే .గంగవరం ,రామచంద్రపురం మండలాల పరిధిలో సుమారు 46 మంది పిల్లలకు ఆలింకో, సమగ్ర శిక్ష ద్వారా వీల్ చైర్లు, ఎలక్ట్రిక్ మోపెట్ లు, బ్రెయిలీ కిట్లు, వినికిడి పరికరాలు తదితరాలను మంత్రి పిల్లలకు అందజేశారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన పరికరాలను అందజేసిన ఆ లింకో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ప్రతి నెల 15 వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అందిస్తుందన్నారు. మరిన్ని సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,మేడిశెట్టి సూర్యనారాయణ ,మేడిశెట్టి శేషారావు , గౌరి శంకర్,ఎంపీడీవో పద్మజ్యోతి, ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, నాగరాజు, అధికారులు ,ప్రజాప్రతినిధులు ,కూటమి శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు: కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాభూమి,కాజులూరు.

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిల్లోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం కాజులూరు మండలం దుగ్గుదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం



తొలి దశలో 168 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ మంజూరు చేసిందన్నారు. ఆ యూనిట్స్ నెలకొల్పడం ద్వారా గతం కంటే మెరుగ్గా అన్ని రకాల వైద్య, రక్త పరీక్షలు 24 గంటల లోపు అందుతాయి అన్నారు . గత కరోనా సమయంలో కొన్ని పరీక్షలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఈ వైరాలజీ ల్యాబ్ ద్వారా సత్వర సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసిందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని మంత్రి సుభాష్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్వో ఆర్ రమేష్, ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్ జి. స్వాతి, పలువురు కూటమి పార్టీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కరువైన శాంతిభద్రతలు

**ఎవరి దగ్గర మార్కుల కోసం పోలీసుల తాపత్రయం**

**ఎల్లకాలం ఒకరే అధికారంలో ఉండరన్న విషయం గమనించాలి**

**కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు ఎక్కడ ?**

**వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టనున్న ప్రజలు**

**దుర్మార్గాలకు మూల్యం చెల్లించుకోక తప్పదు**

**మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

డా బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. కక్ష సాధింపు చర్యలు మితిమీరిపోయాయని, శాంతి భద్రతలు ఈ ప్రభుత్వంలో దారుణంగా తయారయ్యాయని ఆయన విమర్శించారు. స్థానిక ప్రకాశం నగర్ కార్తికేయ ఎనక్లేవ్ లోని ఆయన స్వగృహంలో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి,వైసిపి నాయకు రాలు విడుదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు శోచనీయమన్నారు. పిర్యాదు రిజస్టర్ కూడా చేయకుండానే వాళ్ళు అనుకున్నదే తడవుగా ఇంటి దగ్గర ఉంటె ఇంటి దగ్గర,ఎక్కడ ఉంటె అక్కడకు వెళ్లి వాళ్ళను లాక్కుని వచ్చే విధంగా ప్రవర్తించడం దారుణ మని రాజా అన్నారు. ఎవరి మెప్పు కోసం,ఎవరి దగ్గర మార్కులు కొట్టేయడానికి ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ కూడా ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్లకాలం ఒకరే అధికారంలో ఉండరని, ప్రతి సారి ఇదే ప్రభుత్వం రాదని, ప్రతిసారి ఇదే వ్యక్తి సీఎం స్థానంలో కూర్చోరని, ప్రతిరోజూ ఇదే రకంగా ఉండదని రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీసు అధికారి గ్రహించి నడుచుకోవాలని రాజా అన్నారు. పరామర్శకు విడుదల రజని,ఆమె పిఏ వెళ్లారని,



అయితే పి.ఎ ను పోలీసులు తీసుకు పోవడం,ఎందుకు తీసుకెళ్తున్నారని అడిగితె వ్యవహరించిన తీరు దారుణమని ఆయన వాపోయారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులను ఈవిధంగా వాడుకోవడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు.సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని రాజా నిలదీశారు.అమ్మఒడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చి ఎంతమంది ఉంటె అంతమందికి ఇస్తామని చెప్పి పంగనామాలు పెట్టారని అయన విమర్శించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు విపక్ష నాయకులమీద,కార్యకర్తల మీద వేధింపులకు పాల్పడుతూ సమస్యను పక్కదారి పట్టించడానికి కూటమి ప్రభుత్వం కుయక్తితో వ్యవహరిస్తోందని రాజా విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి మొదలుకుని అన్ని జిల్లాల్లో వైసిపి శ్రేణులను అణచివేస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన వాపోయారు.మాజీ మంత్రి అని గాని, ఒక మహిళ అని గానీ చూడకుండా విడుదల రజని పట్ల సిఐ దౌర్జన్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. పోలీసు డ్రెస్ వేసుకుంటే సుప్రీం అయిపోయినట్లుగా ప్రవరించడం సిగ్గుచేటన్నారు.చట్టవ్యతిరేకంగా వ్యవహరించే ప్రభుత్వ పెద్దలు, పోలీసులు చట్టపరిధిలోనే ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని గ్రహించాలన్నారు. ఇప్పుడు వ్యవహరిస్తున్న దుర్మార్గ చర్యలకు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని కూటమి పెద్దలు, పోలీసులు గ్రహించాలని ఆయన స్పష్టంచేశారు. ఖచ్చితంగా జవాబు చెప్పాల్సిన పరిస్థితిలో ఉంటారని మర్చిపోవద్దని రాజా హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తిరిగి పట్టడం కట్టడం ఖాయమని ఆయన అన్నారు.ఇప్పటికైనా తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలని ఆయన హితవు పలికారు. దాడులు,కక్ష సాధింపులు పక్కన పెట్టి ఇచ్చిన హామీలపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.

## ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్- సీఐ టి.నరసింహులు

**- తగిన ధ్రువ పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు సీఐ టి.నరసింహులు అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో వేంపల్లె సిఐ టి.నరసింహులు, ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య, వేంపల్లె, వేముల, చక్రాయపేట ఎస్సైలు రంగరావు, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్ తో పాటు ఆయా స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు. ఇళ్లను, అనుమానితులను తనిఖీ చేశారు. తగిన ధ్రువ పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేంపల్లె సీఐ మాట్లాడుతూ ప్రజలు చట్టానికి లోబడి పనులు చేసుకోవాలని, యువత పేకాట, మద్యానికి అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, ప్రమాదాల నివారణకు తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పలు సూచనలు చేశారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధకరం

**- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామముని రెడ్డి**

**- చిత్రపటానికి ఘన నివాళులు**

ప్రజాభూమి, వేంపల్లె



దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీసత్యసాయి జిల్లా, కళ్లితాండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో వీర జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత్ మాతాకు జై, మురళి నాయక్ అమర్ రహై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసులోనే దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్ని వీరుడు మురళి నాయక్ సేవలతో భారతావని పునీతమైందన్నారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ వీర మరణం పొందారని, వీర జవాన్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**:సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు.**

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే దిశలో నిరంతర కృషీవలుడు సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు . పంచాయతీ పరిధిలో ఏ ప్రజా సమస్యల ను వెనువంటనే తీర్చగలిగే మహోన్నత వ్యక్తి సర్పంచి యనమల సుధాకర్ నాయుడు అని ప్రజలు కొనియాడుతున్నారు. మండుతున్న ఎండల సైతం లెక్కచేయకుండా కనీసం భోజనం చేయాలనే ఆలోచన లేకుండా ప్రజా సమస్య తీరిన తర్వాత నా నిరంతర కార్యక్రమం అని ఆరాటపడే వ్యక్తి సుధాకర్ నాయుడు. పట్టణంలో వేసవిలో ఎక్కడ కూడా త్రాగు నీటి సమస్య తలెత్తకుండా పట్టణములో ఎక్కడైనా పైపులు బ్లాక్ అయినా వెనువెంటనే పరిష్కరించుతున్న సర్పంచి సుధాకర్ నాయుడు. సోమవారం ముస్లిం కోటలోని వీధిలో పైపు బ్లాక్ అయి నీటి సమస్య ఉండటంతో విషయం తెలుసుకొని వెనువెంటనే ఆ కుటుంబాల వారికి నీటి సమస్య లేకుండా పరిష్కరించారు. పట్టణములో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని అదే నా జీవిత ఆశయమని సర్పంచి సుధాకర్ నాయుడు పేర్కొన్నారు.

## హజ్ కు వెళ్తున్న యాత్రికుల ప్రయాణాల సౌకర్యాల గురించి చర్చ సమావేశం

ప్రజాభూమి, పులివెందుల



కర్ణాటక స్టేట్ లోని బెంగళూరు లో ఉన్న హజ్ భవనం లో ఆంధ్ర నుండి హజ్ యాత్రకు వెళ్లనున్న ముస్లిం సోదరుల సదుపాయల విషయమై హజ్ భవనం లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమా లను ఏపీ స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ హస్సన్ భాషా తో కలిసి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహ బూబ్ భాషా సందర్శించారు. ఈ సందర్భంగాకర్ణాటక మైనార్టీ వక్ బోర్డు మినిస్టర్ బి.జె జమీర్ హమీద్ ఖాన్, కర్ణాటక హజ్ కమిటీ చైర్మెన్ జుల్ఫీ కర్ అహమ్మద్ ఖాన్, మెంబెర్ తన్వీర్ పీరా హష్మీ, మౌలానా అబ్దుల్ రషీద్ ని ఏ.పి హజ్ కమిటీ చెర్మెన్ హాసన్ భాషా , డైరెక్టర్ మహబూబ్ భాషా వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి దుశాల్వాతో సత్కరించి, హజ్ భవన్ యొక్క సంభాషణ హజ్ కు వెళ్లానున్న యత్రికుల సౌకర్యల గురించి వారి చర్చించారు.

## హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ గా పసుపులేటి హరి ప్రసాద్

**- హర్షం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్**

ప్రజాభూమి, వేంపల్లె



ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ నియమితులైనందుకు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో విడత నామినేటెడ్ పదవులకు సంబంధించి 22 కార్పొరేషన్ సంస్థలకు చైర్మన్ల నియామకం చేపట్టిందని ఇందులో భాగంగా టిడిపికి 16, జనసేన పార్టీకి 3, బిజెపికి 1, అమరావతి జేఏసీ కి 2 కేటాయించారని తెలిపారు. వీటిలో ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పసుపులేటి హరి ప్రసాద్ నియమితులైనందుకు దాసరి రవిశంకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హరి ప్రసాద్ జనసేన పార్టీకి విధేయుడు గా ఉంటూ పార్టీకి చేసిన సేవలను పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గుర్తించి హరిప్రసాద్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్ కు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



మండలంలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో సోమవా రం మొలకల పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి సేకరించిన విత్తనాలను కుంపట్లలో వేసి 11 రోజుల పాటు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మొలకల కుంపట్లను కోలాటం వేస్తూ చంద్రగిరి ఆంజనేయస్వామి గుడి దగ్గర దించి స్వామి ఆశీస్సులు తీసుకొని ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని ప్రతి ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి నారా లోకేష్ ను కలిసిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) విజయవాడలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల నియోజ కవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను వివరించారు.. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో పాడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన నారా లోకేష్ స్పందిస్తూ పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీటెక్ రవితో పాటు పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మంజూరైన హైస్కూల్ ను కాపాడుకుందాం-తెల్లపాడు గ్రామప్రజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంజూరు కాబడిన హైస్కూల్ ను మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంఇవో ఎస్.మస్తాన్ వలి,ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,ఉపాధ్యాయుడు డి.పోలిరెడ్డిలు పేర్కొన్నారు.తెల్లపాడు గ్రామంలోని రామాలయం దగ్గర గ్రామ పెద్దలు, ఉద్యోగ ఉపాధ్యా యులు, , విద్యావంతులు,తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించడమైనది.ఈ సమావేశంలో పాల్గొన్న మస్తాన్ వలి,రమణారెడ్డి,పోలిరెడ్డి మాట్లాడుతూ మండలంలోనే కాక జిల్లాలో కూడా మారుమూల ప్రాంతమైన తెల్లపాడుకు హైస్కూల్ మంజూరుకావడం సంతోషించ దగ్గ విషయమన్నారు.హైస్కూల్ విద్యకోసం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కలసపాడుకు వెళ్లలేక చాలా మంది బాలికలు మధ్యలోనే చదువు మానేస్తూ, ఉన్నత విద్యకు దూరమవు తున్నారన్నారు.ఇపుడు బాలికలం దరూ హైస్కూల్ విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు.ఈ సదవకాశాన్ని అందరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు.హైస్కూల్ లో ప్రతి సబ్జక్టుకు ఒక ఉపాధ్యాయుడు,ఆదర్శప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. విద్యకోసం,విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఉచిత బ్యాగు,ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు,మంచి మెనూతో కూడిన ఉచిత మధ్యాహ్న భోజనం,తల్లికి వందనం,ఉచిత యూనిఫారం, బూట్లు లాంటి ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. జూన్ నెల నుండి మధ్యాహ్నభోజనంనకు సన్నబియ్యం సరఫరా చేస్తుంద న్నారు.కావున తల్లిదండ్రులందరూ ఈ విషయాన్ని గమనించి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకే పంపాల న్నారు.అపుడు మాత్రమే తగినంతమంది విద్యార్థులతో హైస్కూలు నిలబడుతుందన్నారు. తదనంతరం అందరూ ఊరి బడిలోనే పిల్లలను చేర్పించాలంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామానికి చెందిన దేవసాని మోహన్ రెడ్డి మిత్రబృందం కొండపేట గ్రామం నుండి వచ్చే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు అందజేస్తామని తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కడప రమణారెడ్డి, డి.ఈశ్వరరెడ్డి, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ బి.భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,ఉపాధ్యాయులు ప్రసాద్,శేఖర్ బాబు,శివారెడ్డి,కిరణ్ కుమార్,గ్రామానికి చెందిన ఉద్యోగులు వెంకటక్రిష్ణారెడ్డి, రమణతదితర యువకులు, తల్లిదండ్రులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని అండగా కాంగ్రెస్ పార్టీ

**మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, ధ్రువ కుమార్ రెడ్డి లు**

ప్రజాభూమి, పులివెందుల



మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని డిసిసి అధ్యక్షు రాలు విజయ జ్యోతి, ధ్రువ కుమార్ రెడ్డి లు అన్నా రు. సోమవారం వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువకుమారరెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కల్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామ ర్శించారు.ఈ సందర్భంగా మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000 వేల నగదు సహాయా న్ని అందజేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండ గా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో,ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయ కర్తలు , ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 1 కోటి 32లక్షల రూపాయలతో జూనియర్ కాలేజీ

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని లోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో నూతన జూనియర్ కాలేజీ నిర్మించుట్టకై 1 కోటి 32లక్షల రూపాయలతో నిర్మించబడుతున్న జూనియర్ కాలేజి కి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బ్రహ్మంగారి మఠం మండలం ఇప్పటి వరకు చాలా వెనుక బడి ఉందని, మరియు తోట్లపల్లె వద్ద వున్న గురుకల పాఠశాల ను ఈ సంవత్సరం నుండి ఓపెన్ చేయాలని, అలాగే పెడింగ్ లో వున్న పనులను త్వరగా పూర్తి చేయాలనీ, మరియు మండలానికి నవోదయ స్కూల్ శాంక్షన్ అయినది అని త్వరలోనే నిర్మాణ పనులు చెప్పడతమని, అలాగే మఠాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అందుకు లోకల్ గా ఉన్నటువంటి నాయకులు, ప్రజలు సహకరించాలని, త్వరలోనే మఠం సెంటర్లో బస్సు సెల్టర్, బస్ స్టాండ్ కోసం సెంటర్లో పలు అభివృద్ధి పనుల కు శ్రీ కారం చూడతమని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున గ్రామాలల్లో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి, త్వరగతిన పరిష్కరించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చెన్ను పల్లె సుబ్బారెడ్డి, యల్లటూరి సాంబ శివారెడ్డి కానాల మల్లికార్జున రెడ్డి, మండల సీనియర్ నాయకులు ముడమాల పోలి రెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్, మేకల సుధాకర్ యాదవ్, పూజ శివ యాదవ్, నాగయ్య, పూటలా శివ, నాయకులు, కార్యకర్తలు,సంభంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## సికిల్ సెల్ ఎనిమీయా పై వివరణ

ప్రజా భూమి తొండూరు




ప్రాథమిక కేంద్రం తొండూరు యందు డాక్టర్ ఆరిఫుల్లా మండల విద్యా శాఖ, హాస్టల్ సంక్షేమ అధికారి , అంగన్వాడీ సూపర్వైజర్ మరియు వైద్య సిబ్బంది తో సికిల్ సెల్ ఎనీమియా గురించి శిక్షణ కార్యక్రమ నిర్వహించారు.సికెల్ సెల్ ఎనీమియా అనేది ఎర్రరక్త కణాలకు వచ్చేవ్యాధి, జన్యుపరమైనవి , కొడవలి ఆకారం లో ఎర్ర రక్త కణాలు మారడం వలన గుండెకు, ఇతర అవయవాలకు రక్త సరఫరా నిదానిచడం వలన రక్త హీనత ఏర్పడుతుంది అలాగే ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఎక్కువ. ఈ రక్త కణాలు జీవిత కాలం కూడా తగ్గిపోతుంది తద్వారా రక్తహీనత,అంటువ్యాధులు ఎక్కువ సోకడం,అస్వస్థత,చాతీ నొప్పి, కీళ్ళు నొప్పులు,ప్లీహం పెరుగుట,వ్యాధినిరోధక శక్తి తగ్గడం ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది, నడుము నొప్పి, వెన్ను నొప్పి, పొత్తికడుపులో నొప్పి లాంటి లక్షణాలు కలిగివుంటారు. భార్య,భర్తలు ఈ వ్యాధి కల్గి ఉన్న యెడల పిల్లలకు వచ్చే అవకాశం ఎక్కువ, భారత దేశం లో 17 రాష్ట్రాలలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ గా ఉంది ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువ గా ఉంది. దీనిని నివారించడానికి మొదట గిరిజన జనాభా ఎక్కువగా వారికి ముఖ్యంగా 5 నెలల నుండి 40 సంవత్సరాల వయస్సు వారికి పరీక్షలు చేయించాలి. వివాహానికి ముందు, గర్భస్థ సమయం లో , గర్భిణికి పాజిటివ్ అనితేలితే భాగస్వామికి రక్త పరీక్షలు చేయించాలి. గుర్తించిన రోగులకు క్రమము తప్పకుండా చికిత్స, రక్త మార్పిడి, ఎముక మజ్జ మార్పిడి లాంటి మార్పిడి లాంటి చికిత్సలు అవసరమవుతాయి. అంగ న్వాడీ కేంద్రాల యందు తల్లులకు, పాఠశాలల యందు విద్యార్థులకు , వసతి గృహాల యందు, మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఈ వ్యాధి నివారణ యందు అన్ని శాఖల సహకారం అవసరమని తెలిపారు, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు ఉచిత పరిశోధనలు,చికిత్స,ఉచిత రక్త మార్పిడి,ఉచిత రైలు, బస్ ప్రయాణం, వికలాంగుల ప్రజోజనాలు పరీక్షలో ప్రత్యేక రాయితీలు,విద్యలో రిజర్వేషన్లు లాంటి వి అందిస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమము లో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ,,హాస్టల్ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్, సూపర్ వైజర్ శశికళ ,ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ, శుక్రూమొదలగు పాల్గొన్నారు.

## బ్రౌన్ లైబ్రరీ పనులు శంఖుస్థాపన లకే పరిమితమా?

**- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

ప్రజాభూమి, కడప



కడప నగరంలోని బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం విస్తరణ పనులు శంఖు స్థాపనలకే పరిమితమా? అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రౌన్ పరిశోధన కేంద్రం ప్రతిష్టాత్మకమైన కేంద్రమని, దీని ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం యోగి వేమన విశ్వ విద్యాలయానికి అనుసంధానం చేసిందన్నారు. విస్తరణ కోసం వైకాపా ప్రభుత్వం రూ.6.87 కోట్లు మంజూరు చేసిందని, అప్పటి సిఎం వైఎస్ జగన్ 2021, జులై 9న శంఖుస్థాపన చేశారన్నారు. కానీ పనులు మొదలు పెట్టలేదని, ఈలోగా ప్రభుత్వం మారిందన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లున్ని నోట్లో శని అన్నట్లు, డబ్బులు ఉన్నాయి.. కాంట్రాక్టర్ పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం దుర దృష్టకరమన్నారు. గత నెల 29న మళ్లీ శంఖు స్థాపనకు ముహూర్తం ఖరారు చేసి, ఆహ్వాన పత్రికలు కూడా కొట్టించారన్నారు. అయితే వివిధ కారణాల వల్ల శంఖు స్థాపన కార్యక్రమం ఆగిపోయిందన్నారు. శంఖు స్థాపనల పేరుతో కాలయాపన చేయకుండా పనులు ప్రారంభించి, ఒకేసారి ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలు కొట్టిస్తే సమంజసంగా ఉంటుందని తులసిరెడ్డి అన్నారు.

## మానవతా సేవా సంస్థ వారి సహకారంతో పేద విద్యార్థికి ల్యాప్ టాప్ బహుకరణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీ ఆమలక లక్ష్మీనారాయణ స్వామి వికాస తరంగిణి- మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఓ పేద విద్యార్థి కి సోమవారం రూ 40 వేల లో చేసే నూతన లాప్టాప్ ను బహుకరించారు నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఎస్. పవన్ కుమార్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ విషయాన్ని వారి దృష్టికి తీసుకు రాగా ఆ విద్యార్థికి తమ వంతు సహకారాన్ని అందించారు ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారెడ్డి శ్రీ కనకదుర్గ జీ మానవతా సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి జీ వరలక్ష్మి సుబ్బారెడ్డి రామకృష్ణ తదితరులు సహకారం అందించిన వారిలో ఉన్నారు.

## నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ శ్రీ రుద్రగుప్త పాదాచార్యులు

### ఫ్రీ ఎడ్యుకేషన్,ఫ్రీ ఫుడ్,ఫ్రీ హెల్త్ అందించడమే మా లక్ష్యం.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపూర్ పట్టణ పరిధిలోని రాయవరం రైల్వే స్టేషన్ లో గలశ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురు నందు గురుసప్తమఠం సంస్థా నాదీసులు రుద్రగుప్త పాదాచార్యులు సోమవారం న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని స్థానికుల సహాయం తో అట్టహాసంగా ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా గురు సప్తమఠం సంస్థానాదిశులు రుద్రగుప్త పాదాచార్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్రీ ఫుడ్,ఫ్రీ ఎడ్యుకేషన్,ఫ్రీ హెల్త్ అందించడమే తమ అంతిమ లక్ష్యం అని అదే ఆ పరమశివుని ఆకాంక్ష అని తెలిపారు..గురు సప్తమఠం సంస్థానం ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు..నేటి నుండి ప్రతి రోజు కూడా నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.. ఎవరు కూడాఆకలితోఉండరాదని,అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం రెండు రాష్ట్రాల అధ్యక్షులు దేవలూరి శంకర్ కన్వీనర్ ఎలిశెట్టి సుబ్బయ్య సుబ్బారావు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మురళీ నాయక్‌కు ఘన నివాళి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పాకిస్తాన్ తో కొనసాగిన యుద్ధంలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జవాన్ మురళీ నాయక్ కు వైసీపీ మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి , వెంకట అన్న రాంబాబు మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఘన నివాళ్ళులర్పించారు. మురళీ నాయక్ కుటుంభానికి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ దేశం కోసం మురళీ నాయక్ చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిది అని ఆయన పేర్కొన్నారు. కోట్లాది భారతీయుల్లో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీర జవాన్ గా మురళీ నాయక్ స్థానం సంపాధించారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. మురళీ నాయక్ వంటి వీర జవాన్ల ఆత్మస్థైర్యానికి భయపడిన పాకిస్తాన్ మన దేశం ముందు కాళ్లబేరానికి వచ్చిందన్నారు. ఏమిచ్చిన మురళీ నాయక్ త్యాగాన్ని ఆయన రుణాన్ని ఈ దేశం తీర్చుకోలేదన్నారు. ఎవరూ తీర్చలేని రుణం యావత్తు దేశానికి ఇచ్చిమురళీనాయక్అమరుడైయ్యారని ఆయన కొనియాడ్డారు. నేటి దేశ యువతకు మురళీ నాయక్ స్ఫూర్తిగా మారారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు

## వైద్యం ఖర్చుల కోసం గౌడ సంఘం ఆర్థిక సహాయం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామ వాస్తవ్యులు దొంత శ్రీనివాసులు గౌడ్ వయసు 34 సంవత్సరములు అధిక బరువు కారణంగా కొలెస్ట్రాల్ ఎక్కువై గుండె మరియు కిడ్నీ బాగా దెబ్బతిన్నాయి. డాక్టర్లు మందుల ద్వారా కొలెస్ట్రాల్ తగ్గదు అని చెప్పి ఆపరేషన్ చేసి కొలెస్ట్రాలు తొలగించాలని చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ కి ఆర్థిక స్తోమత లేని కారణంగా మార్కాపురం గౌడ సంఘవారిని సంప్రదించారు. మార్కాపురం గౌడ సంఘం వారు తక్షణమే స్పందించి 23,900/ అక్షరాల ఇరవైమూడు వేల తొమ్మిది వందల రూపాయలు వారికి వైద్య ఖర్చులు నిమిత్తము వారి సోదరుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లూరి రంగస్వామి గౌడ్ బత్తిని శ్రీనివాసరావు గౌడ్ కొమర వెంకటేశ్వర్లు గౌడ్ గజ్జ నాగరాజు గౌడ్ , అలగాని కృష్ణయ్య గౌడ్ కంచర్ల రాంబాబు గౌడ్ దొంత వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొన్నారు

## పాడితోనే రైతులకు ఆర్థిక అభివృద్ధి: మేకల తిరుమల రెడ్డి

ప్రజాభూమి,రామచంద్రపురం

పాడి పశువులతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం కుప్పం బాదురు, నెన్నూరు, పశు వైద్య కేంద్రంలో సబ్సిడీ పశు వుల దానను పశు వైద్య అధికారులు హేమకుమార్, జయ కిషోర్ తో కలసి రైతుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆహార భద్రత పథకంలో భాగంగా 50% సబ్సిడీతో 11 వందల విలువచేసే 50 కేజీల దాన బస్తా ను రైతులకు అందజేశారు. మొదట ఎస్సీ ఎస్టీ పాడి రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండలంలో పశువులకు నీరు త్రాగడానికి రహదారులు ప్రక్కన 80 నీటి తొట్లను నిర్మించారన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ లో అర ఎకరా పశుగ్రాసం పెంపకానికి 33 వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోర హరి ప్రసాద్ నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు యువత కార్యదర్శి సురేంద్ర నాయుడు, నాయకులు ప్రకాష్ యాదవ్, మహేష్ నాయుడు, ధనంజయులు రాయల్, కుప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పరిష్కార వేదిక ప్రతి అర్జీలకు గడువులోపు పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి,

రాష్ట్రప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ )కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం



కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగాఅర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,రోజ్ మాం డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులనుస్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.వెరసి మొత్తం 238 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చినఅర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాఫ్ స్మార్ట్ ఫోన్ లు పంపిణీ: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి

తిరుపతి జిల్లాలోని తిరుపతి పార్లమెంట్ పరిధిలో గల విభిన్న ప్రతిభావంతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి,జి. నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ల్యాప్ టాప్ లు మరియు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు.సోమవారం మధ్యాహ్నంజిల్లా కలెక్టరేట్ నందు విభిన్న ప్రతిభావంతులకు సుమారుగా రూ.13,92,000/- విలువ గల 24 ల్యాప్ టాఫ్ లు,(ఒకల్యాప్ టాఫ్ విలువ 42,000), 24 టచ్



ఫోన్లను (ఒకటచ్ ఫోన్ విలువ రూ.16,000లు)జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు,విభిన్న ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై శ్రీనివాసులు, సిఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణరథంపై కటాక్షించిన శ్రీపద్మావతి అమ్మవారు

ప్రజా భూమి, తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వర్ణరథంపై అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై అమ్మవారిని దర్శిస్తే తలచిన పనులు నెరవేరడంతో పాటు, మరో జన్మ ఉండదని అర్చకులు తెలిపారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా స్వర్ణరథం మంటపానికి తీసుకొచ్చారు. ఉదయం 9.45 గంటల నుండి స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. బంగారు రథాన్ని అధిరోహించిన అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు శుక్రవారపు తోటలో స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె,





చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు బాబు స్వామి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు,విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి :ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం

ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రామచంద్రపురం మండలం రెండో స్థానం రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. వచ్చే ఏడాది ఉమ్మడి జిల్లాల్లో మండలం ప్రథమ స్థానం రావాలని విద్యాశాఖ అధికారులను కోరారు.తిరుపతి జిల్లా రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గ్రామాలలో ఖాళీగా ఉన్న కూలీలకు ఉపాధి పనులతో పనులు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ప్రభుత్వ




పాఠశాలలో జరిగిన పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో 82% మంది ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల ఎంఈఓ లను అభినందించారు. వచ్చే ఏడాది ఇదే స్ఫూర్తితో మంచి ఫలితాలను సాధించి ఉమ్మడి జిల్లాల్లో మండలం ప్రథమ స్థానంలో గెలవాలని కోరారు. పాకిస్తాన్ దాడుల్లో చనిపోయిన జవాన్లకు, మురళి నాయక్ జవాన్ వీరమరణానికి అందరూ కలిసి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి గట్టించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, ఎంఈఓ ఇందిరమ్మ, తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీటీసీలు, సర్పంచ్లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## కల్వర్టు ను ఢీ కొన్న ఆర్టీసీ బస్సు..!-30 మందికి పైగా గాయాలు..

ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని,పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి, అగరాలపంచాయతీ సమీపంలో, నారాయణ కాలేజీ వద్ద తిరువన్నామలై నుండి తిరుపతికి వస్తున్న తిరుమల డిపో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కల్వర్టును ఢీకొనడంతో 30 మందికి పైగా గాయాలు పాలయ్యారు.విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, గాయపడ్డ వారిని అంబులెన్స్ ద్వారా చంద్రగిరి హాస్పిటల్ కి తరలించారు. కొందరిని అత్యవసర చికిత్స కోసం







చంద్రగిరి హాస్పిటల్ నుండి తిరుపతికి రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు పౌర్ణమి సందర్భంగాతిరువన్నామలై కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలోడ్రైవర్ కునుకు తీసిఉండడంతోఈ ప్రమాదం జరిగి ఉండొచ్చమని తెలిపారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంగజాతరుకు సర్వం సిద్ధం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ..!

ప్రజాభూమి,చంద్రగిరి:(తిరుపతి)



గంగజాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జరిగే గంగజాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసినట్లు తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. నాలుగు వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. టిటిడి, మున్సిపల్ కార్పోరేషన్, రెవెన్యూ, తుడా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నారని ఆయన చెప్పారు. ఆదివారం అమ్మవారిని నలభైవేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆయన తెలిపారు. తిరుపతివాసులందురూ జాతర రోజున అమ్మవారిని దర్శించి ఆమె ఆశీస్సులు పొందాలని కోరారు. మంగళవారం ఉదయం విఐపి లకు ఉదయం 6 నుంచి 8 గంటలు వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల మధ్య దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా గతంలో సారె ఇవ్వడాన్ని సొంత ప్రచారం కోసం వాడుకున్నారని ఆయన విమర్శించారు. శనివారం జరిగిన సారె ఊరేగింపు సంప్రదాయబద్ధంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధాకర్, బాబ్జి, ఆముదాల వెంకటేష్, టౌన్ బ్యాంక్ డైరక్టర్ అనీల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి

ప్రజాభూమి మార్కాపురం

**మార్కాపురం ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్గానియమితు లైన సందర్భంగా మంగళగిరి నందు రియాజ్గారినిమర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మరియు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్, షేక్ ఖాదర్ జహీర్ ( హల్చల్) కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.**



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677